

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 436 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 22 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



# పైరవీలు పని చేయవు

**మెరిట్ ఉన్నవారికే పార్టీలో గుర్తింపు : సీఎం**

**వికారాబాద్ జిల్లా అనంతగిరిలో డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం**

**శిక్షణా తరగతులను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరుకానున్న ఖర్గే, కేసీ వేణుగోపాల్**

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే సంస్కృతి, స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతామని పార్టీ నాయకులను ఉద్దేశించి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మెజార్టీ 2 శాతమే తేడా అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్నెళ్ల తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ 4 శాతానికి పెరిగిందన్నారు. రెండేళ్ల తర్వాత జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ 12 శాతమని వివరించారు. కార్యకర్తల కృషి, ప్రజల నమ్మకం వల్లే కాంగ్రెస్ ఓటు శాతం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ కుటుంబంలో 3 తరాలు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, ఆయనకు సొంత ఇళ్లు కూడా లేదన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాహుల్ గాంధీ కుటుంబంపై ఇవాళ నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని ఐక్యంగా ఉంచే కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీని కనుమరుగు చేయాలని కుట్ర జరుగుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పైరవీల కోసం తిరిగితే ప్రజల్లో, పార్టీలో చులకన అవుతారని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని వదిలేసి ప్రజల తరపున పోరాడితే గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సొంత అజెండా వదిలేసి ప్రజా అజెండా, పార్టీ అజెండా కోసం కృషి చేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. సమస్యలపై కొట్లాడితే స్వపక్షంతో పాటు విపక్షం కూడా గౌరవిస్తుందన్నారు. "నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచనలు - మిగతా3లో




# ఏళ్ల నిరీక్షణకు తెర!

- ఇకనుంచి గృహలక్ష్మి పథకానికి ఇందిరమ్మ భరోసా!
- గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఏళ్ల నిరీక్షణకు ముగింపు
- ప్రభుత్వాలు మారడంతో మధ్యలోనే నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు
- నిధులు లేక నిలిచిపోయిన ఇళ్లకు ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సాయం

హైదరాబాద్

గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఏళ్ల నిరీక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలికింది. 2023లో సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షలు సాయం అందించేలా అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వం గృహలక్ష్మి పథకం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగానే ఏళ్ల క్రితం ఇంటి నిర్మాణాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారడం వల్ల చేపట్టిన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. - మిగతా3లో



## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే


- అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా
- అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా
- కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ

### ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

- ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం
- సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన
- ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు
- ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం





## భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

- భారత్ పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా
- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోదీ కృతజ్ఞతలు

# ఇకపై పొడిగా, రుచికరంగా భోజనం

**త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో స్టీమ్ రైస్ పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో ముద్దముద్దగా మారుతున్న బియ్యం**

**సమస్యను రూపుమాపేందుకు స్టీమ్ రైస్‌ను సరఫరా చేయనున్న పౌర సరఫరాల శాఖ**

**మార్చి 1 నుంచి అమలు చేసేందుకు నిర్ణయించిన ప్రభుత్వం**



హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అనేక మంది విద్యార్థులు లంచ్ బాక్స్ సమస్య నుంచి దూరం అయ్యారు. స్కూల్‌లోని విద్యార్థులకు చదువుతో పాటు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. సాధారణంగా పిల్లలు మధ్యాహ్న భోజనం అంటే ఇష్టంగా తింటారు. అయితే వండిన ఆహారం రుచి లేకున్నా, వారికి నచ్చకున్నా అన్నాన్ని పారవేస్తారు లేదా తినడమే మానేస్తారు. దీంతో వారి ఆరోగ్యంపై అది ప్రభావం చూపుతుంది. ఇదే తరహాలో రాష్ట్రంలో పలు పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనంలో వినియోగించే అన్నం ముద్దగా మారడంతో విద్యార్థులు తినేందుకు ఇష్టపడటం లేదు. ఈ సమస్యపై దృష్ట పెట్టిన రాష్ట్ర - మిగతా3లో

# ఇక అక్రమాలకు చెక్

- ధరణి పోర్టల్‌లో కోడ్ ఆడిటింగ్
- ధరణి పోర్టల్‌లో అక్రమాలకు చెక్ పెట్టేలా ప్రభుత్వం చర్యలు
- జనగామ, యాదాద్రి జిల్లాల్లో స్టాంపు డ్యూటీ, చలాన్ల డబ్బు దారి మళ్లింపు ఘటనలతో అప్రమత్తం
- మళ్లీ జరగకుండా కోడ్ ఆడిటింగ్‌కు నిర్ణయం
- విచారణకు ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ




హైదరాబాద్

ధరణి పోర్టల్‌లో అక్రమాలకు చెక్ పెట్టేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా కోడ్ ఆడిటింగ్ చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీ-డాక్‌కి బాధ్యతలు అప్పగించింది. ధరణి పోర్టల్‌లో లోతైన ఆడిటింగ్ వ్యవస్థ తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. కోడ్ ఆడిటింగ్ ఏర్పాటు చేసేందుకు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్-సి-డాక్‌కు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ - టీజీఎస్‌ఎస్ నేతృత్వంలో సి-డాక్ కోడ్ ఆడిటింగ్‌ను చేపట్టనున్నారు. భూ భారతి పోర్టల్లో ఇటీవల యాదాద్రి-భువనగిరి, జనగామ జిల్లాల కేంద్రంగా స్టాంపు డ్యూటీ, చలాన్ల నగదును కొందరు దారి మళ్లించిన విషయయం తెలిసిందే. ఆ విషయంపై విచారణకు ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ మరిన్ని లోతైన విషయాలు గుర్తించింది. ధరణి పోర్టల్ ఏర్పాటు నాటి నుంచి కొన్ని రక్షణపరమైన లోపాలు లేవంటూ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఆ కమిటీ తీసుకొచ్చింది. దీంతో పోర్టల్‌ను మరింత పకడ్బందీగా తయారు - మిగతా3లో

## నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే

నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు. చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదారులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026... న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొని పోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు.

ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.

1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ
2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు
3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ
4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ
5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత
6. మానవ వనరుల అభివృద్ధి
7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు

"ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం" అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది. 'చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ' అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## యువతులతో భారతీయుల క్లబ్బులు, బార్లపై దాడులు... జైషే అంతర్జాతీయ కుట్ర!

**భారతీయులే లక్ష్యంగా జైషే మహమ్మద్ భారీ కుట్ర**
**పబ్‌లు, క్లబ్బుల్లో దాడులకు యువతులను నియమించుకుంటున్న ఉగ్రసంస్థ**
**పాక్ ప్రమేయం బయటపడకుండా విదేశీ మహిళల నియామకం**
**గాజా సహాయం పేరుతో దాడులకు భారీగా నిధుల సేకరణ**
**ప్రపంచవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు జరపాలని ప్లాన్**



పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (జీవవీ) ఉగ్రవాద సంస్థ భారతీయులే లక్ష్యంగా ఒక భారీ అంతర్జాతీయ కుట్రకు తెరలేపింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయులు యాజమానులుగా ఉన్న నైట్‌క్లబ్బులు, పబ్‌లు, బార్లలో దాడులు చేసేందుకు యువతులను నియమించుకుంటోంది. ఈ సంచలన విషయాన్ని భారత నిఘా వర్గాలు పసిగట్టాయి. జైషే తన మహిళా విభాగాన్ని ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేకంగా రంగంలోకి దించింది. అందంగా ఉన్న యువతులను ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇస్తున్నారు. అనంతరం వీరిని ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు నిర్వహిస్తున్న క్లబ్బులలో ఉద్యోగాల్లో చేర్పిస్తారు. అక్కడ పనిచేస్తూ, ఆ ప్రదేశంపై పూర్తి సమాచారం (రెక్కీ) సేకరించడం వీరి ప్రాథమిక విధి అని ఓ అధికారి తెలిపారు. రెక్కీ పూర్తయిన తర్వాత, అదే మహిళలతో దాడులు చేయించాలని జైషే ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం అమెరికా, యూకే, థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, దుబాయ్ వంటి దేశాల్లోని లక్ష్యాలను గుర్తిస్తున్నట్లు సమాచారం. ఈ కుట్రలో పాకిస్థాన్ ప్రమేయం బయటపడకుండా ఉండేందుకు, పాకిస్థానీ మహిళలను తక్కువ సంఖ్యలో వాడుకుని, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి ఎక్కువ మందిని రిక్రూట్ చేసుకుంటున్నారు. ఐఎస్ఐ సహకారంతో వీరికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఉద్యోగాల్లో చేర్పిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి ఒకరు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన అన్ని ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు జరిపి సంచలనం సృష్టించాలని జైషే భావిస్తోంది. ఈ భారీ ఆపరేషన్ కోసం పెద్ద ఎత్తున నిధులు అవసరం కావడంతో, 'గాజా సహాయం' పేరుతో పాకిస్థాన్, గల్ఫ్ దేశాల్లో గత నాలుగు నెలలుగా విరాళాలు సేకరిస్తోంది. వ్యక్తిగత నష్టాలు, వేధింపులకు గురైన చరిత్ర ఉన్న మహిళలనే జైషే ఎక్కువగా లక్ష్యం చేసుకుంటోంది. ఇలాంటి వారు సులభంగా ఆత్మాహుతి దళ సభ్యులుగా మారతారని, వారిపై అనుమానం కూడా రాదని ఉగ్రవాద నిరోధక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ అంతర్జాతీయ కుట్రపై భారత ఏజెన్సీలు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాయి.

# భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

లఅంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రానున్న రోజుల్లో భారీగా పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ వాణిజ్యాన్ని ఏకంగా 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోదీ శనివారం దిల్లీ సమావేశమయ్యారు. ఇరువురి నేతల మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భవిష్యత్ కోసం డిజిటల్ పార్ట్‌నర్‌షిప్, రేర్‌ఎర్త్ అండ్ క్రిటికల్ మినరల్స్, స్టీల్ సరఫరా గొలుసులో మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించి మూడు ఒప్పందాలపై వారిద్దరు సంతకాలు చేశారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లులా ద సిల్వా రాక పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "అధ్యక్షుడు లులాకు, ఆయనతో వచ్చిన ప్రతినిధుల బృందానికి స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉంది" అని మోదీ అన్నారు. లులా దార్శనికత, నాయకత్వంలో ఇరు దేశాల సంబంధాలు ఎంతో బలపడ్డాయని కొనియాడారు. గత కొన్నేళ్లలో లులాను తాను పలుమార్లు కలిశానని మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రతి కలయికలోనూ భారత్‌పై ఆయనకు ఉన్న నమ్మకం, గొప్ప స్నేహభావం తనకు కనిపించాయన్నారు. ప్రస్తుతం భారత్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో లులా పాల్గొన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. లులా పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త శక్తిని ఇచ్చిందని మోదీ



వ్యాఖ్యానించారు.

**టెక్నాలజీ అనుసంధానం**

లాటిన్ అమెరికా దేశాల్లో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ విషయాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ఈ వాణిజ్యం కేవలం ఒక అంకె మాత్రమే కాదని ఆయన అన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఉన్న నమ్మకానికి, మైత్రికి ప్రతీక అని అభివర్ణించారు. బ్రెజిల్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఏర్పాటు చేయనున్నారు. దీనిపై భారత్ ఎంతో ఉత్సాహంగా, చురుగ్గా పనిచేస్తోందని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. దీనితో పాటు మరికొన్ని కీలక ఆధునిక రంగాలపై ఇరు దేశాలు దృష్టి పెట్టాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సూపర్ కంప్యూటర్లు, సెమీకండక్టర్లు, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోనున్నారు. సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని ఇరు దేశాలు బలంగా నమ్ముతున్నాయి. ఆ సాంకేతికత ఉమ్మడి ప్రగతికి వారధిలా మారాలని నేతలు ఆకాంక్షించారు.

**అత్యున్నత శక్తుల కలయిక**

సంయుక్త ప్రెస్‌మీట్‌లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా మాట్లాడుతూ, "నా ప్రియ మిత్రుడు మోదీని మళ్లీ కలవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గొప్ప దేశానికి రావడం నాకు ఇది ఆరోసారి. ఇక్కడ నాకు దక్కిన గౌరవానికి అమితంగా సంతోషిస్తున్నాను. భారత్, బ్రెజిల్ దేశాల భేటీ సాధారణమైనది కాదు. ఇదొక అత్యున్నత శక్తుల కలయిక. మనం గ్లోబల్ సౌత్‌లో కేవలం రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు మాత్రమే కాదు. ఒకటి 'డిజిటల్ సూపర్ పవర్' (భారత్), ఇంకోటి 'పునరుత్పాదక ఇంధన సూపర్ పవర్' (బ్రెజిల్). మన రెండు దేశాలు అపారమైన జీవ, సాంస్కృతిక వైవిధ్యానికి కేంద్రాలు. ప్రపంచ శాంతిని, బహుపాక్షిక విధానాలను రెండు దేశాలు బలంగా విశ్వసిస్తాయి" అని లులా పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న సమన్వయం, పరస్పర విశ్వాసానికి ఈ పర్యటనలు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్, బ్రెజిల్ పాత్ర చాలా కీలకమని లులా స్పష్టం చేశారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో రెండు దేశాలు వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి, డబ్ల్యూటీవో, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్, బ్రెజిల్ గొంతుకలు ఎంతో కీలకం. అంతర్జాతీయ చట్టాలకు లోబడి, మరింత న్యాయబద్ధమైన, శాంతియుతమైన బహుపాక్షిక ప్రపంచాన్ని నిర్మించడంలో మనమే ప్రధాన భాగస్వాములం" అని ఆయన ఉద్ఘాటించారు.

# ఇండియన్ ఎప్‌స్టీన్ ఫైల్

జెఫ్రీ ఎప్‌స్టీన్ తరహా లైంగిక వేధింపుల వ్యవహారం ఒకటి తాజాగా భారత్‌లోనూ వెలుగు చూసింది. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మాజీ జూనియర్ ఇంజినీర్ రాం భావన్ (50), అతడి భార్య దుర్గావతి (47) కలిసి దాదాపు 33 మంది బాలబాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. 3 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలను లైంగికంగా వేధించే 2 లక్షల వీడియోలను తీసి, వాటికి రేటు కట్టి డార్క్ వెబ్‌లో 47 దేశాల వాళ్లకు అమ్మేశారని దర్యాప్తులో గుర్తించారు. దాదాపు 12 ఏళ్ల పాటు ఈ దందాను రాం భావన్, దుర్గావతి దంపతులు నడిపారని విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో ఉత్తర్?ప్రదేశ్‌లోని బాండా పట్టణంలో ఉన్న ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. న్యాయస్థానం వారిద్దరికి మరణశిక్షను విధించింది.

**ఇలాంటి వాళ్లను జైల్లో పెట్టినా మారరు : కోర్టు**

ఇది దారుణమైన దుర్మార్గాలతో ముడిపడిన అత్యంత అరుదైన కేసు అని ఈ సందర్భంగా ప్రత్యేక పోక్సో కోర్టు వ్యాఖ్యానించింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో రాం భావన్ దంపతుల బాధితులు ఉన్నారని తెలిపింది. ఈ భార్యాభర్తలు నైతిక విలువలను మర్చిపోయి చిన్నారి బాలికలతో అత్యంత అరాచకంగా ప్రవర్తించారని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి అసాధారణమైన, హేయమైన నేరాలకు పాల్పడే వాళ్లను జైలులో పెట్టి మార్పు తేవడం కూడా కష్టమేనని బాండా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి కామెంట్ చేశారు. అందుకే బాధితులకు న్యాయం చేసేందుకు, రాం భావన్ దంపతులకు మరణశిక్షను విధించామని ఆయన చెప్పారు. బాధిత బాలబాలికలు అందరికీ రూ.10 లక్షలు చొప్పున పరిహారాన్ని చెల్లించాలని ఉత్తర్?ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. రాం భావన్ దంపతుల ఇంట్లో నుంచి సీజ్ చేసిన రూ.8 లక్షలను కూడా బాధిత బాలలకు సరిసమానంగా పంచాలని నిర్దేశించింది.

**రాం భావన్, దుర్గావతి పాపాల చిట్టా**

రాం భావన్, దుర్గావతి దంపతులు 2010లో సెక్స్ రాకెట్‌ను మొదలుపెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్ జిల్లా కేంద్రంలో ఒక గదిని అద్దెకు తీసుకొని, అందులోనే ఈ వ్యవహారాలన్నీ చేసేవారు. మొబైల్ ఫోన్లు, చాక్‌లెట్లు, వాచ్‌లు, ఆన్‌లైన్



వీడియో గేమ్స్, డబ్బులను ఎరగా వేసి 3 నుంచి 18 ఏళ్లలోపు బాల,బాలికలను ఆకర్షించేవారు.

అనంతరం బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారు. ఈ వ్యవహారాల వీడియోలు, ఫొటోలను తీసేవారు.

2010 నుంచి 2020 వరకు ఈ దందాను రాం భావన్, దుర్గావతి దంపతులు నిరాటంకంగా కొనసాగించారు.

ఈ వ్యవధిలో బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడే 2 లక్షలకుపైగా వీడియోలను షూట్ చేశారు. వాటిని 47 దేశాలకు చెందిన కస్టమర్లకు డార్క్ వెబ్ ద్వారా విక్రయించి డబ్బులు సంపాదించారు.

తొలిసారిగా 2020 అక్టోబరులో ఈ సెక్స్ రాకెట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

2020 అక్టోబరు 31న రాం భావన్ దంపతులపై సీబీఐ కేసును నమోదు చేసింది.

దర్యాప్తు ముగిశాక, 2021 ఫిబ్రవరి 10న సీబీఐ ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేసింది.

ఈ సెక్స్ రాకెట్ బాధితుల జాబితాలో ఉన్న బాలబాలికల ప్రైవేటు భాగాలకు తీవ్ర గాయాలైనట్లు గుర్తించామని దర్యాప్తు నివేదికలో సీబీఐ ప్రస్తావించింది.

తీవ్ర లైంగిక వేధింపుల వల్ల కొందరు బాలలకు మెల్ల కన్ను సమస్య వచ్చిందని సీబీఐ గుర్తించింది.

రాం భావన్ దంపతులు చేసిన ఘోరాలను మర్చిపోలేక ఇప్పటికీ చాలామంది బాధిత బాలలు మానసిక సమస్యలతో సతమతం అవుతున్నారని సీబీఐ పేర్కొంది.

2023 మే 26న రాం భావన్ దంపతులపై ప్రత్యేక పోక్సో కోర్టు అభియోగాలను నమోదు చేసింది.

ఈ కేసులో రాం భావన్ దంపతులు దోషులు అని ప్రత్యేక పోక్సో కోర్టు 2026 ఫిబ్రవరి 18న నిర్ధరించింది.

ఆ ఇద్దరు కీచక భార్యాభర్తలకు మరణశిక్షను విధిస్తూ ఫిబ్రవరి 20న కోర్టు తీర్పును వెలువరించింది.

# ట్రంప్‌నకు షాకిచ్చేలా అమెరికా సుప్రీంకోర్టు తీర్పు

ప్రపంచ దేశాలపై సుంకాల బాదుడు వ్యవహారంలో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌నకు షాకిచ్చేలా అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పుపై భారత వాణిజ్యశాఖ స్పందించింది. శుక్రవారం రోజు అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తాము పరిశీలించామని వెల్లడించింది. దీనిపై ప్రెసిడెంట్ ట్రంప్ కూడా ఒక మీడియా సమావేశంలో మాట్లాడారని తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కొన్ని చర్యలను చేపడతామని అమెరికా ప్రభుత్వం కూడా ప్రకటించిందని భారత వాణిజ్యశాఖ పేర్కొంది. ఈ అన్ని పరిణామాలను, వాటితో ఏర్పడబోయే పర్యవసానాలను నిశితంగా అధ్యయనం చేస్తున్నామని చెప్పింది. ఈమేరకు భారత వాణిజ్యశాఖ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై శనివారం ఉదయం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ తీర్పును కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తుందని ఆయన చెప్పారు. దీనిపై అధికారికంగా స్పందించాల్సింది తాను కాదని, కేంద్ర వాణిజ్య శాఖ లేదా విదేశాంగ శాఖ స్పందిస్తాయన్నారు. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివరాలను తాను పత్రికల్లో చదివానని ప్రహ్లాద్ జోషి తెలిపారు. ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా సుంకాలను విధించే రాజ్యాంగ అధికారం దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు లేదని అమెరికా సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం రోజు (ఫిబ్రవరి 20న) స్పష్టం చేసింది. దేశ రాజ్యాంగం కేటాయించిన అధికారాల పరిధికి మించి ట్రంప్ నిర్ణయాలను తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐఈఈపీఏ)- 1977 ఇచ్చిన అధికారంతోనే అకస్మాత్తుగా దిగుమతి సుంకాలను పెంచాననే ట్రంప్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. 1977 చట్టం వల్ల అమెరికా అధ్యక్షుడికి అలాంటి అధికారాలేం లభించవని తెలిపింది. ప్రపంచ దేశాలపై విధించే దిగుమతి సుంకాలను ట్రంప్ ఎడాపెడా పెంచడం చట్టవ్యతిరేకమని సుప్రీంకోర్టు బెంచ్ తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టు ధర్మాసనంలో మొత్తం 9 మంది న్యాయమూర్తులు ఉండగా, ఆరుగురు న్యాయమూర్తులు ట్రంప్ నిర్ణయాలు చట్ట వ్యతిరేకమైనవి అని తెలిపారు. మిగతా ముగ్గురు న్యాయమూర్తులు మాత్రం ఈ అభిప్రాయంతో విభేదించారు. దీంతో మెజారిటీ న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పే అమల్లోకి వచ్చింది. ఈ తీర్పు ఇచ్చిన అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఇద్దరిని స్వయంగా ప్రెసిడెంట్ ట్రంపే నామినేట్ చేశారు. అయినా వారు ట్రంప్‌తో ముడిపడిన ఈ కేసులో అత్యంత స్వతంత్రంగా తీర్పును వెలువరించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా, విదేశీ ప్రయోజనాల ప్రభావం వల్లే సుప్రీంకోర్టు ఇలాంటి తీర్పును ఇచ్చిందని ఆయన ఆరోపించారు. ఈవిధమైన తీర్పును ఇచ్చిన జడ్జీలను చూడటానికి సిగ్గుగా ఉందన్నారు. అమెరికాకు ఏది మంచిదో అది చేసే ధైర్యం వాళ్లకు లేదన్నారు. అమెరికాను కాపాడుకు నేందుకు గతంలో నేను విధించిన దాని కంటే ఎక్కువ సుంకాలను విధించే అధికారం దేశ అధ్యక్షుడికి ఉందని ట్రంప్ కామెంట్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల తాను మరింత శక్తివంతుడిగా మారానని ఆయన చెప్పుకొచ్చారు. ఈ అంశంపై అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026లో అమెరికాకు రావాల్సిన సుంకాల ఆదాయం ఏమాత్రం తగ్గకుండా చూడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నామని ఆయన వెల్లడించారు. వైట్ హౌస్ అధికార వర్గాలు సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేశాయి. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల తర్వాత ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ట్రంప్ జారీ చేశారు. ఇకపై ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకాన్నే విధిస్తామని దానిలో ప్రస్తావించారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఫిబ్రవరి 24 నుంచి 150 రోజుల పాటు అమల్లో ఉంటుందని సమాచారం. ఇప్పటికే అమెరికాతో ఖరారైన ట్రేడ్ డీల్‌లో 18 శాతం దిగుమతి సుంకాన్ని చెల్లించేందుకు భారత్ ఓకే చెప్పింది. అయితే సుంకాలను 10 శాతానికి తగ్గించే ట్రంప్ కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ భారత్‌కూ వర్తిస్తుందని వైట్ హౌస్ వెల్లడించింది. అమెరికా ఆర్థిక శాఖ, వైట్ హౌస్ అధికార వర్గాలు మాత్రం ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నామని చెబుతున్నాయి.

సూర్య



# ఏళ్ల నిరీక్షణకు తెర!

-మొదటిపేజీ తరువాయి

ఆ ఇళ్లకు ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేస్తూ ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అసలు విషయమేంటంటే : ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ గృహలక్ష్మి పథకానికి దాదాపు 1,69,053 దరఖాస్తులు స్వీకరించారు. భద్రాద్రిలో 86,773, ఖమ్మంలో 82,280 ఆర్జీలు దాఖలయ్యాయి. గత మూడేళ్ల క్రితం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్లను కేటాయించారు. వీటిని అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సుమారు 50 వేలకు పైగా మందిని ప్రాథమికంగా అర్హులని నిర్ధారించారు. అంతేకాదు కొందరు లబ్ధిదారులకు అప్పుడున్న మంత్రులు, ఎమ్మెల్యే మంజూరు పత్రాలు కూడా అందించారు. ఇందిరమ్మ పథకంతో లబ్ధిదారులకు భరోసా : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్రాల మంజూరు తర్వాత సుమారు 2 వేలకు పైగా అర్హులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించుకున్నారు. ఆ తర్వాత అనంతరం ఎన్నికల కోడ్? రావడం, ప్రభుత్వం మారటం, కాంగ్రెస్? పార్టీ ఎన్నికల్లో హామీలు మేరకు ఇందిరమ్మ ఇళ్లకు పథకానికి శ్రీకారం చుట్టడంతో గృహలక్ష్మి లబ్ధిదారుల పరిస్థితి దారుణంగా తయారైంది. దీంతో అప్పుడు నిర్మాణం చేపట్టి మధ్యలోనే నిలిపివేసి, ఆ తర్వాత మళ్లీ ఇందిరమ్మ పథకంలో లబ్ధి పొందక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్? ప్రభుత్వ తాజాగా ఈ నిర్ణయంతో తీసుకోవడంతో లబ్ధిదారులు భరోసా దక్కనుంది.

**చేకూరే ప్రయోజనాలు ఇవే**

గృహలక్ష్మి పథకం కింద నిధులు లేక నిలిచిపోయిన ఇళ్లకు ఆర్థిక సాయం అందుతుంది. దీని ఫలితంగా ఎన్నో ఏళ్ల తరబడి వర్షంలో తడుస్తూ పాడవుతున్న పిల్లర్లు, పునాదులు ఇప్పటికే నివాసయోగ్యమైన గృహాలుగా మారనున్నాయి.

**షరతులు వర్తిస్తాయి :**

నిలిచిపోయిన గృహలక్ష్మి నిర్మాణాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని కోణాల్లో పరిశీలించి ఆ తర్వాత ఇందిరమ్మ పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేస్తారు.

ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాల ప్రకారం ఇంటి పునాది ప్రాంతం 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఉండాలని నిర్ణయించింది. గృహలక్ష్మి లబ్ధిదారుల బేస్?మెంట్? తక్కువ ఉంటే దానిని 400 చ.అడుగులకు తేవటానికి మరింత పునాది బీమ్?లను వేయాలి. అదే పెద్ద బేస్?మెంట్? విషయంలో పునాది ప్రాంతం గరిష్ఠంగా దాన్ని 600 చదరపు అడుగులకు పరిమితం చేయాలి. ఇదివరకే ఆ నిర్మాణాన్ని బేస్?మెంట్? తీసుకెళ్లిన దృష్ట్యా వారికి ఆ దశ డబ్బులు చెల్లించరు. మిగిలిన రూ.4 లక్షలు దశల వారీగా ఖాతాలో జమ చేస్తారు. పై కప్పు? లెవల్? వరకు అయితే రూ. లక్ష, స్లాబ్? పూర్తయితే రూ. 2 లక్షలు, మొత్త నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ. లక్ష చెల్లించనున్నారు. ఆ తర్వాత ఉపాధి హామీ కింద రోజుకు రూ. 307 మొత్తం 90 రోజులకు రూ. 27,630 జమ చేస్తారు. అదే విధంగా స్వచ్ఛభారత్? మిషన్? కింద మరుగుదొడ్లు నిర్మించుకుంటే రూ. 12,000, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్? యోజన తరపున మరో రూ.21 వేలు చొప్పున మొత్తం రూ. 60 వేలను లబ్ధిదారుల అకౌంట్లో నేరుగా జమ చేయనున్నారు.

# పరిషత్‌లు రద్దు దిశగా అడుగులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల పరిపాలనా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ఎంపీటీసీ, జడ్‌పీటీసీ వ్యవస్థలను పూర్తిగా రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, తెలంగాణ రాజకీయాల్లో ఇది ఒక పెను సంచలనంగా మారొచ్చు. తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎంపీటీసీ, జడ్పీటీసీల పాత్రపై ప్రభుత్వం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించింది. ఈ వ్యవస్థ రద్దు చేయాలనే ఆలోచన వెనుక మూడు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యవస్థ ద్వారా ప్రజల చేత ఎన్నికైన ప్రతినిధులకు క్షేత్రస్థాయిలో సరైన అధికారులు కానీ, నిర్దిష్టమైన బాధ్యతలు కానీ లేవని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. కేవలం పదవులు ఉండి, నిధులు, విధులు లేకపోవడం వల్ల ఆశించిన అభివృద్ధి జరగడం లేదని సర్కారు భావిస్తోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయడం ద్వారా భవిష్యత్‌లో ఈ స్థానాలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరమే ఉండదని ప్రభుత్వం యోచిస్తోంది. ఇది ప్రభుత్వ ఖజానాపై భారాన్ని తగ్గించమే కాకుండా తరచూ వచ్చే ఎన్నికల కోడ్ అడ్డంకులను కూడా నివారిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం వ్యవస్థల వల్ల పాలనాపరంగా పెద్దగా ఉపయోగం లేదని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పష్టత రావడానికి ఫిబ్రవరి 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశం అత్యంత కీలకమైంది. ఈ సమావేంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థల రద్దుపై ప్రభుత్వం చర్చించే ఛాన్స్ ఉంది. ఈ లోగా ఈ అంశంపై ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని రేవంత్ ప్రభుత్వం పంచాయతీ రాజ్‌శాఖను ఆదేశించింది. ఈ నివేదికలో ఈ వ్యవస్థల వల్ల జరుగుతున్న లాభనష్టాలు, రద్దు చేస్తే కలిగే పరిణామాలు , ఇతర రాష్ట్రాల్లోని పరిస్థితులను పొందుపరచనున్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు వేగంగా తీసుకుంటున్నా చట్టపరంగా, రాజ్యాంగపరంగా ఈ నిర్ణయం అమలు చేయడం అంత సులభం కాదని తెలుస్తోంది. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అనేది 73వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే తీరుగా అమలులోకి వచ్చింది.రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం, రాష్ట్రాలు తమ ఇష్టానుసారం మూడు అంచెల వ్యవస్థలో మార్పులు చేయడం సాధ్యం కాదు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను రద్దు




చేయాలంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా రాజ్యాంగ సవరణ తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా, ఈ ప్రతిపాదన చట్టపరంగా, రాజకీయంగా ఎంత వరకు సాధ్యమవుతుందనే దానిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కేవలం రాష్ట్ర స్థాయిలో ఒక తీర్మానం చేయడం ద్వారా లేదా ఆర్డినెస్ తీసుకురావడం ద్వారా ఈ వ్యవస్థను రద్దు చేయడం కుదరదని ఒక వేళ కేంద్రం సహకరించకపోతే ఇది న్యాయపరమైన చిక్కులకు దారి తీస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు ఈ వ్యవస్థలో సర్పంచులకు గ్రామంలో నిధులు, విధులు ఉంటాయి. కానీ ఎంపీటీసీలకు, జెడ్పీటీసీలకు ప్రత్యేకంగా నిధులు గానీ, కార్యాలయాల్లో కనీసం కూర్చునేందుకు సీటు గానీ ఉండటం లేదనే అసంతృప్తి ఉంది. ఒకే గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ మధ్య తరచూ ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. అధికారాల విభజనలో స్పష్టత లేకపోవడం అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఓటు హక్కు ఉంది, కానీ సర్పంచులకు లేదు. వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఈ అసమానతలను తొలగించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.అయితే.. ఈ నిర్ణయం అమలు చేయడం అంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ వ్యవస్థలు 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా ఏర్పడ్డాయి. వీటిని రద్దు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టసవరణ చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం విన్నపం మాత్రమే చేయగలదు. రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను రద్దు చేస్తే, పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి జ్వాలలు ఎగిసే అవకాశం ఉంది. రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం ఉన్న ఈ మెట్లను తొలగిస్తే రాజకీయ నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. ఇప్పుడు అదే పార్టీ అధికారంలో ఉండి ఆ వ్యవస్థలోని భాగాలను రద్దు చేస్తే దేశవ్యాప్తంగా తప్పుడు సంకేతాలు వెళ్తాయనే వాదన కూడా పార్టీలో వినిపిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా జెడ్పీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. కాబట్టి ఆయన ఈ వ్యవస్థ ప్రాముఖ్యతను గుర్తిస్తారా లేదా పాలనా సౌలభ్యం కోసం రద్దు వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. ఫిబ్రవరి 23న జరగబోయే కేబినెట్ భేటీలో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ప్రభుత్వం ఈ నిర్ణయానికే కట్టుబడితే, ఇది తెలంగాణ రాజకీయాల్లో ఒక పెను మార్పుగా నిలుస్తుంది

# జీవన రెడ్డి దారెటు?

**కరీంనగర్ :** జగిత్యాల కాంగ్రెస్‌లో సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు ఇప్పుడు కేవలం నియోజకవర్గానికే పరిమితం కావట్లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది. దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండాను మోస్తూ, పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన ఒక సీనియర్ నేత.. నేడు సొంత పార్టీలోనే 'మనుగడ' కోసం పోరాడాల్సి రావడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.తెలంగాణ రాజకీయాల్లో 'క్లీన్ ఇమేజ్' ఉన్న అతికొద్ది మంది నేతల్లో జీవన్ రెడ్డి ఒకరు. కానీ, ప్రస్తుతం ఆయన ఎదుర్కొంటున్న పరిస్థితులు ఒక విధమైన రాజకీయ సంక్షోభాన్ని తలపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, కేడర్ గొంతుకగా నిలిచిన ఆయనకు.. తన ప్రత్యర్థిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లోకి రావడమే పెద్ద దెబ్బగా మారింది.గత ఎన్నికల్లో సంజయ్ కుమార్ చేతిలో జీవన్ రెడ్డి ఓడిపోయారు. అయితే, రాజకీయ సమీకరణాల్లో భాగంగా సంజయ్ కుమార్‌ను పార్టీలోకి చేర్చుకోవడం జీవన్ రెడ్డి వర్గానికి మింగుడు పడలేదు. అప్పటి నుండి నియోజకవర్గంలో ప్రోటోకాల్ విషయంలోనూ, అభివృద్ధి పనుల విషయంలోనూ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా జెండాలు మోసిన కార్యకర్తలను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తుంటే ఇక మా



ఉనికి ఎక్కడ? అనే ప్రశ్న జీవన్ రెడ్డి మద్దతుదారుల నుండి బలంగా వినిపిస్తోంది.ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు ఈ విభేదాలను పతాక స్థాయికి తీసుకెళ్లాయి. పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వర్గానికి కాకుండా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన నేతకే చైర్మన్ పీఠం అప్పగించడం అగ్నికి ఆజ్యం పోసింది. ఈ క్రమంలో జీవన్ రెడ్డి తన అనుచరులను స్వతంత్రులుగా పోటీ చేయించి గెలిపించుకోవాల్సి రావడం, ఆయన పడుతున్న ఆవేదనకు అద్దం పడుతోంది. "ఇంకెంత కాలం ఈ అవమానాలు భరించాలి? పార్టీలో నా భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదు" అని ఆయన బహిరంగంగా వ్యాఖ్యానించడం ఆయన మనస్తాపానికి నిదర్శనం. జీవన్ రెడ్డికి జరుగుతున్న అన్యాయంపై మరో సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. "కష్టకాలంలో పార్టీని వీడని వారికి న్యాయం చేయాలి" అని అధిష్టానాన్ని కోరారు.జగిత్యాల ప్రజల్లో జీవన్ రెడ్డి పట్ల అపారమైన గౌరవం ఉంది. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే 'మనసున్న నేత'గా ఆయనకు పేరుంది. ఇప్పుడు ఆయన రాజకీయ మనుగడే ప్రశ్నార్థకం కావడం పట్ల స్థానికంగా తీవ్ర సానుభూతి వ్యక్తమవుతోంది. ఒకవేళ జీవన్ రెడ్డి గనుక పార్టీని వీడితే, జగిత్యాలలో కాంగ్రెస్‌కు ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకు భారీగా దెబ్బతినే ప్రమాదం ఉంది.ఒకవైపు అధికారంలో ఉన్న పార్టీకి ఎమ్మెల్యేల మద్దతు అవసరమే అయినప్పటికీ, దశాబ్దాల చరిత్ర ఉన్న సీనియర్ నేతలను దూరం చేసుకోవడం పార్టీ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుంది. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేత పార్టీ వీడడం అంటే అది కేవలం ఒక నాయకుడిని కోల్పోవడం కాదు, నమ్మకమైన కేడర్‌ను కోల్పోవడమే. వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జీవన్ రెడ్డి ప్రత్యామ్నాయ దారి వెతుక్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం కలుగజేసుకుని, ఈ సీనియర్ వర్సెస్ వలస నేతల గొడవకు స్వస్తి పలకకపోతే జగిత్యాల కోటలో హస్తం పార్టీకి పతనం తప్పకపోవచ్చు.

## పైరవీలు పని చేయవు

-మొదటిపేజీ తరువాయి

చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్న వారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది.

**గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించింది**

మోతీలాల్ నెహ్రూ రూ.వేల కోట్ల ఆస్తులను దేశం కోసం త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్లకే గాంధీజీని కోల్పోయామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని సీఎం గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని రేవంత్ వివరించారు. డీసీసీ పదవి చాలా విలువైనదని, వచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. డీసీసీ నుంచి పీసీసీ, ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం కావొచ్చన్నారు. ఏఐసీసీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ జిల్లా అధ్యక్షులకు (డీసీసీ) శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. మార్చి 2 వరకు డీసీసీ శిక్షణా తరగతులు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ఖర్గే, కేసీ వేణుగోపాల్?లు హాజరు కానున్నారు. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఇక అక్రమాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు.

**సరైన రక్షణ వ్యవస్థలు లేవు**

పోర్టల్‌ను మరింత బలోపేతం చేసేలా సాఫ్ట్‌వేర్ రంగంలో పరిశోధన-అభివృద్ధి-ఆర్అండ్‌డీలో పట్టున్న కేంద్రప్రభుత్వ సంస్థ సి-డాక్‌కి బాధ్యతలు బాధ్యతలు అప్పగించారు. సాఫ్ట్‌వేర్ సమస్యలు, పరిష్కారాలు, డేటా భద్రతపై ఆ సంస్థ సేవలను రెవెన్యూశాఖ తీసుకోనుంది. ధరణి సాఫ్ట్‌వేర్ రూపొందించిన ప్రైవేట్ సంస్థ గతంలో రక్షణ చర్యలపై దృష్టిసారించలేదని కోడ్ ఆడిటింగ్ లాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోలేదని గుర్తించారు. రహస్యంగా లాగిన్లను తెరిచి ప్రభుత్వ భూములను కొల్లగొట్టడం వంటి అక్రమాలకు ఇదొక కారణమని రెవెన్యూ శాఖ అభిప్రాయపడుతోంది. 2020 సంవత్సరం అక్టోబరు నుంచి ధరణి అమల్లోకి రాగా అప్పటి నుంచే సరైన రక్షణ వ్యవస్థలు లేవని, 2024 సంవత్సరం చివరలో టెర్రా ఐసిస్ నుంచి ఎన్?ఐసీకి భూముల డేటా బదిలీ చేసిన సమయంలో గుర్తించలేకపోయిందని రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి.

**లోపాలు వెలుగు చూసినప్పుడు కమిటీలు**

దాదాపు 75 లక్షల మందికిపైగా రైతులు సుమారు 1.60 కోట్ల ఎకరాల భూములు, లక్షల ఎకరాల ప్రభుత్వ భూముల డేటా నిర్వహణ ఈ పోర్టల్ ద్వారా జరుగుతోంది. రోజుకు సగటున 40 వేల లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో డేటాలో ఏవైనా లోపాలు సమస్యలు వస్తే వాటిని సమీక్షించేందుకు ప్రభుత్వ పరంగా ఒక నిపుణుల వ్యవస్థ లేదు. డేటా నిర్వహణ చేపడుతుండగా సాంకేతికతపై లోతైన అవగాహన, సమీక్షించే నేర్పున్న నిపుణుల అవసరాన్ని ఇటీవల జనగామ ఘటన నొక్కిచెప్పింది. లోపాలు వెలుగు చూసినప్పుడు కమిటీలు వేసి తేల్చడం కన్నా ఏ వ్యవస్థలు అవసరమో గుర్తించి అప్రమత్తం చేసేలా ఒక వింగ్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఇకపై పొడిగా, రుచికరంగా భోజనం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం, పాఠశాలల్లో స్టీమ్ రైస్‌ను సరఫరా చేసేందుకు సిద్ధమవుతోంది. వివరాల్లోకి వెళితే, ఇక్కడ కనిపిస్తున్నది సూర్యాపేట జిల్లా తుంగతుర్తి జిల్లా పరిషత్ హైస్కూల్? విద్యార్థులు. ఈ పాఠశాలలో వంట వాళ్లు శ్రద్ధ పెట్టి వంట చేసినా అది కొత్త బియ్యం కావడం వల్ల అన్నం ముద్దగా మారుతోంది. దీంతో విద్యార్థులు తినేందుకు శ్రద్ధ చూపడం లేదు. రాష్ట్రంలో అనేక చోట్ల ఇదే రకమైన పరిస్థితి ఉంది.

**తేమ శాతం ఎక్కువగా ఉండటంతో**

ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనంలో పిల్లలు అనేక రకాల సమస్యలను చెబుతూ ఉంటారు. వాటిలో ప్రధానమైనది అన్నం ముద్దగా మారడం. ఇలా అవ్వడంతో అన్నం గొంతులోకి దిగేందుకే కష్టంగా ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు. నిజానికి విద్యార్థుల భోజనానికి వండేది సన్నబియ్యమే అయినప్పటికీ, అది కొత్త బియ్యం కావడంతో ఇలా ముద్దగా తయారవుతోంది. నిజానికి కొత్త బియ్యంలో తేమ శాతం కాస్త ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే పాతబియ్యంతో పోల్చితే కొత్త బియ్యంతో వండిన అన్నం ముద్దగా తయారవుతుంది.

**స్టీమ్‌బియ్యం సరఫరా**

ఈ సమస్య వల్ల పిల్లలు ఇష్టపూర్వకంగా తినలేకపోతున్నారు. ఈ సమస్యను గమనించిన పౌర సరఫరాల శాఖ రాష్ట్రవ్యాప్తంగా స్టీమ్? బియ్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించింది. దీనిని మార్చి 1 నుంచి అమలు చేసేందుకు నిశ్చయించింది. ఈ మేరకు తాజాగా అన్ని జిల్లాల అధికారులకు సర్క్యులర్ విడుదల చేసింది. స్టీమ్?రైస్? వంట రుచికరంగా, గొంతులో దిగేలా పొడిపొడిగా, మృదువుగా ఉంటుందని అధికారులు అంటున్నారు.

**అన్ని ప్రభుత్వ పాఠశాలలకూ**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారుగా 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. వారందరికీ మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. అదనంగా సంక్షేమ వసతి గృహాలలో ఉంటూ చదువుకునే 10 లక్షల మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. హాస్టళ్ల విద్యార్థులకూ అవసరమైన సన్నబియ్యాన్ని పౌర సరఫరాల శాఖనే పంపిణీ చేస్తోంది. నిజానికి కొత్త బియ్యాన్ని కొన్ని నెలలు నిల్వ చేస్తే అది పాత బియ్యంగా మారుతుంది. అయితే దీనిని నెలల తరబడి నిల్వ చేసేందుకు అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని స్టీమ్ రైస్‌ను సరఫరా చేసేందుకు పౌర సరఫరాల శాఖ నిర్ణయం తీసుకుంది.

**ఆవిరితో ప్రాసెస్ చేయడం ద్వారా**

అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు అన్ని ప్రభుత్వ స్కూళ్లకు స్టీమ్ రైస్ సరఫరా చేయనుంది. సాధారణంగా వడ్లను మరాడిస్తే కొంత నూకలు వస్తాయి. గింజ విరుగుతుంది. యాసంగి సీజన్?లో వడ్లు అయితే గింజ విరగడం మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో మరాడించక ముందే ధాన్యాన్ని ఆవిరితో ప్రాసెస్? చేస్తారు. ఇలా చేయడం వల్ల స్టీమ్? రైస్? గింజ విరగదు. ఈ బియ్యాన్ని వండినా ముద్దగా అవ్వదు. ఈ అన్నం పొడిగానూ తినడానికి మృదువుగా, సులభంగా ఉంటుంది.

## ఎన్నికల్లో గెలవలేకే అక్రమంగా కేసులు: హరీష్ రావు

**సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల్లో గెలవలేక అక్రమంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి సంగారెడ్డి జైల్లో పెట్టారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇటీవల జరిగిన మెదక్ మున్సిపల్ ఎన్నికల ఘర్షణలో అరెస్ట్ అయి కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఉన్న 13మంది బీ=ూ కార్యకర్తలతో హరీష్ రావు ములాఖత్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలవలేక అక్రమంగా కార్యకర్తలను కారాగారానికి తరలించారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ ఒక సీటు ఎక్కువే గెలిచిందని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ 15వ వార్డుకు అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. మెదక్ డీఎస్పీ దగ్గరుండి కాంగ్రెస్ కార్యకర్తలతో డబ్బులు పంచే ప్రయత్నం చేశారని హరీశ్ రావు ఆరోపించారు. కనుక కేసులు పెట్టాల్సింది ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులపై కానీ అన్యాయాన్ని ప్రశ్నించిన బీ=ూ నాయకులపై కాదన్నారు. పోలీసులు గుడ్డిగా వ్యవహరిస్తున్నారని అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. ఇష్టారాజ్యంగా పోలీసులు వ్యవహరిస్తే రేపు మిమ్మల్ని సైతం శిక్షించక తప్పదని హరీశ్ రావు పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. మెదక్ లో కాంగ్రెస్ గుండాలు బీ=ూ కార్యకర్తలని బెదిరిస్తున్నారని మెదక్ లో గుండాల రాజ్యం నడుస్తోందా? లేక ప్రభుత్వ పాలన నడుస్తోందా అని అడిగారు. పోలీసులు కేసులు పెట్టేటప్పుడు ఒకటికి రెండు సార్లు సరి చూసుకొని కేసులు పెట్టాలని తెలిపారు. మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే బీఆర్ఎస్ పోలింగ్ ఏజెంట్ ని తిడితే కేసు ఎందుకు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగం పుస్తకం పట్టుకొని తిరుగుతారు.

# ఘనంగా మిత్ర కృష్ణ మనువడి మొదటి పుట్టిన రోజు వేడుకలు






**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఐందాల మిత్ర కృష్ణ సతీమని సునిత సమేతంగా గుడిమల్కాపూర్ ప్రాంతంలోని కింగ్స్ క్రౌన్ కన్వెన్షన్ వేదికగా మనువడి మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఐందాల మిత్ర కృష్ణ కుమారుడు మిత్ర అభిషేక్,కోడలు ఐందల తేజశ్వినిల గారాల కుమారుడు,మా మనవడు చిరంజీవి అయాన్ష్ కృష్ణ మొదటి పుట్టిన రోజు వేడుకకు వచ్చి ఆశీర్వదించడానికి విచ్చేసిన వారిని వారి వారి కుటుంబ సభ్యులను హృదయపూర్వ కంగా మిత్ర కృష్ణ ఆహ్వానం పలికారు. వేడుకల్లో రాజకీయ రాజకీయేతర, వ్యాపార ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని మిత్ర కృష్ణ మనువడు చిరంజీవి అయాన్ష్ కృష్ణను ఆశీర్వదించారు.

# నేటి తరానికి ఆదర్శం... కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్తానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్ప య్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యోధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు.స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. "మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు."విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది.కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు. ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను




ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్‌ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు.1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు.1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది.1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు.


1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

## 'ఒత్తిడికి లోనవ్వను.. నా ఆటను మార్చుకోను'.. వరల్డ్‌కప్ వైఫల్యంపై అభిషేక్ రియాక్షన్..!

మూడో టీ 20 వరల్డ్‌కప్ వేటలో భారత జట్టు కీలక మ్యాచ్‌ల ఆడనుంది. లీగ్ దశలో దుమ్మురేపిన టీమిండియా.. సూపర్ 8లోనూ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు సిద్ధమవుతోంది. అజేయంగా నాకౌట్‌కు దూసుకెళ్లిన సూర్యకుమార్ యాదవ్ సేన ఆదివారం అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. రికార్డులు 5-2తో భారత్‌కే అనుకూలంగా ఉన్నా.. ఓపెనర్ అభిషేక్ శర్మ (రూఎష్ట్రఉంష్ట్రవని ా్రష్ఘుతీమ్ఖు) ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ఉప్పెనలా విరుచుకుపడి భారీ స్కోర్లకు పునాది వేసే ఈ చిచ్చరపిడుగు టచ్‌లోకి రావాలని కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లు కోరుకుంటున్నారు. మెగా టోర్నీలో వరుస డకౌట్‌లపై అభిషేక్ సైతం స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశాడు. తొలి ప్రపంచకప్ ఆడుతున్న అభిషేక్ అనూహ్యంగా విఫలమవుతున్నాడు. నంబర్ 1 బ్యాటర్‌గా బౌలర్లను వణికిస్తాడనుకుంటే.. తొలి ఓవర్లోనే వికెట్ ఇచ్చేసి ఆశ్చర్యపరుస్తున్నాడు. లీగ్ దశలో మూడు డకౌట్లతో నిరాశపరిచిన అభిషేక్‌ను తప్పించి.. సంజూ శాంసన్‌ను ఆడించాలనే డిమాండ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాట్రిక్ డకౌట్లతో తనపై విమర్శలు వెల్లువెత్తున్న నేపథ్యంలో అతడు తన గేమ్ ప్లాన్ గురించి చెప్పాడు. నేను ఇంతే. నా ఆట ఇంతే అని అన్నాడు. 'నా బ్యాటింగ్‌ను ఎంజాయ్ చేస్తున్నా. రెండేళ్ల క్రితమే నేను ఒత్తిడికి లోనవ్వడం మానేశాను. ఒత్తిడిని నేను ఆస్వాదిస్తాను. బ్యాటర్‌గా ఎత్తుపల్లాలు ఎదురవ్వడం సహజం. కొన్ని మ్యాచుల్లో స్కోర్ చేస్తాం.. కొన్నిసార్లు విఫలమవుతాం. కానీ, వ్యక్తిగతంగా మెరుగ్గా ఆడాలనేది నేను నిర్ణయించుకోవాలి. దూకుడుగా ఆడడం కొన్నిసార్లు ఫలితాన్నివ్వదు. అలాఅనీ నా ఆటను మార్చుకోను. ఎందుకంటే మైదానంలో బాగా ఆడడం అనేది నా చేతుల్లోనే ఉందని నమ్ముతాను. నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడం.. ఏదైనా నా చేతుల్లోనే ఉంటుంది' అని అభిషేక్ విమర్శలకు ఘాటుగా బదులిచ్చాడు. ఇషాన్ మెరుపులతో అందుకే.. వరుసగా విఫలమైనా అతడికి అండగా నిలుస్తున్నారు కోచ్ మోర్నీ మోర్కెల్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. దక్షిణాఫ్రికాతో మ్యాచ్ సన్నద్ధత గురించి సారథి సూర్య మాట్లాడుతూ.. 'అభిషేక్ ఆట కంటే.. అతడి గురించి ఆందోళనచెందే వారి గురించి మేము ఎక్కువగా ఆందోళన చెందుతున్నాం. క్రికెట్ అనేది సమిష్టి ఆట. రెండేళ్లుగా అతడు జట్టుకు ఎంతో చేశాడు.

## బెల్లంపల్లి 33వ వార్డు అంగన్వాడిలో కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్‌కు ఘన సత్కారం..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 33వ వార్డు అంగన్వాడి కేంద్రంలో నూతనంగా 33వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన పోలు ఉమాదేవి శ్రీనివాస్‌కు ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మావతి ఆయా గడిపల్లి భాగ్య శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ప్రజల విశ్వాసంతో మరోసారి కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తదుపరి పోలు ఉమాదేవి శ్రీనివాస్ చేతుల మీదుగా అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు మరియు బాలింతలకు కోడిగుడ్లు పంపిణీ చేశారు.అలాగే చిన్నపిల్లలకు వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ...పిల్లల ఆరోగ్యం మరియు పోషణకు అంగన్వాడి కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక మహిళలు తల్లిదం డ్రులు మరియు ప్రజలు కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.

## త్వరగా కోలుకోవాలని ఆలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుల పూజలు



**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు జరిపిన రాళ్ల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ (గన్ మెన్) రాకేష్,కాంగ్రెస్ కార్యకర్తలు జావీద్ ఖాన్,తోకల సురేష్ లు త్వరగా కోలుకోవాలని స్థానిక పాలచెట్టు ప్రాంతంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఇటువంటి సంఘటనను యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. హింసాత్మక ఘటనలు భవిష్యత్తులో కూడా జరగకుండా చూసుకునే బాధ్యత సమాజంలో ఎంతైనా ఉందని అన్నారు.రాళ్లదాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి,మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వడ్లూరి సునీల్ కుమార్,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,మూడరపు శేఖర్,గజ్జల నరేష్,సురేందర్,చోటు,గణేష్,రాజేష్,మెరుగు సతీష్,రేగుంట కిరణ్, సాయికిరణ్, ప్రదీప్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికత్స కంటే నివారణే మేలు..

హృద్రోగా నిపుణులు డాక్టర్ శ్రీకాంత్




**మంచిర్యాల,ఫిబ్రవరి21(సూర్యరేఖ)**ఏదైనా వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే,ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ఉత్తమమని హృద్రోగా నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు.సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ కార్డియలోజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం గుండె ఆరోగ్య పరిరక్షణపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి మనిషి తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.చికత్స కంటే అనారోగ్య నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గుండె ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని, మనిషి శరీరంలో గుండె పాత్ర కీలకమైంది అన్నారు. హృదయనాళ వ్యవస్థ అధ్యయనం చేసి దానికి తగ్గట్టు చికత్స చేపించుకోవాలన్నారు.గుండెపోటు, గుండె వైఫల్యం,వాల్వ్ సమస్యలు,పుట్టుకతో వచ్చే గుండె లోపాలను గుర్తించి చికిత్స చేయడానికి యశోద ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు.యశోద హాస్పిటల్ లో నిత్యం హృద్రోగా నిపుణులు అందుబాటులో ఉంటారని, అనారోగ్యంతో బాధపడేవారు ఈ సేవలు ఉపయోగించువాలని వారు కోరారు.

# బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్‌కు ఘన సన్మానం





**పదమూడవ వార్డు అభివృద్ధికి కృషి..**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)**నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు,వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ,కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతా వరణంలో సాగింది.పూలమాలలు వేసి శాలువాల తో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బండి ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన నాయకులు ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బెల్లంపల్లి అభివృద్ధే తన లక్ష్యమని,ప్రతి వార్డులో మౌలిక వసతులు మెరుగుపడేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా పదమూడవ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే గడ్డం వినోద్,బండి ప్రభాకర్ సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. ఆయన మార్గదర్శకత్వంలో పదమూడవ వార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా పాలన అందిస్తానని పేర్కొన్నారు. బండి ప్రభాకర్ నాయకత్వాన్ని కొనియాడుతూ ఆయన సేవాభావం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పదమూడవ వార్డు నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామంతపూర్ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా దోమల నివారణకు అవసరమైన కార్యక్రమం

**మహమ్మద్ రఫీక్**

**ఫాగింగ్ మిషిన్లను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** రామంతపూర్ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి హాజరై తన చేతుల మీదుగా దోమల నివారణ మిషన్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...యువత ప్రజాసేవా కార్యక్రమా ల్లో చురుగ్గా పాల్గొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడు తూ...ఇలాంటి ప్రజారోగ్య కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.రామంతపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న యువ నాయకుడు మహమ్మద్ రఫీక్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, పూస సత్తయ్య నవీన్,ప్రమోద్,చిక్క సత్యనారాయణ నర్సింహారెడ్డి రవీందర్ రెడ్డి, ఆదినారాయణగౌడ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్, నామ్ రాజిరెడ్డి బొక్కసురేష్ గరిక సుధాకర్ సందీప్, భాస్కర్,మొగిలి లింగం బెస్త భాస్కర్ షాగ శ్రీధర్, సామ్యూల్,ఎండి నయీమ్ ముత్యాల జంగయ్య, సుర్వి సంతోష్ సీమకల్లా జంగయ్య మిట్టుగౌడ్, కేబుల్ అశోక్ సచిన్ అశోక్ గాయత్రి గౌడ్,అంబికా, మెంగా శోభ అనిత సునీత ఎండి షకీల్,పూస బాలరాజ్ పూస మల్లికార్జున్, మహేష్,రవి,సూరి, ఐకాన్ ఎండి మతిన్,స్వామి మధు సుధాకర్ సాయి, బాలు ఎండి జహంగీర్, ఎండి మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి





**మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్ల అభివృద్ధికై నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా తార్నాక హుడా కాంప్లెక్స్ లోని కమిషనర్ కార్యాలయంలో వారిని కలిసి,శాలువాతో సత్కరించి డివిజన్ అభివృద్ధికే నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.అనంతరం గీతాప్రవీణ్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో మాట్లాడుతూ. హైకోర్టుకాలనీ నాచారం చెరువుకి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేస్తూ వెంటనే చెరువు సుందరీ కరణలో భాగంగా చెరువులోని నీటిని వెంటనే ఖాళీ చేయించి గుర్రపు డెక్క తొలగించే పనులను చేపట్టాల్సిందిగా కోరడం జరిగింది.గుర్రపు డెక్కవల్ల దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,యుద్ధ ప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగించే పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా చిల్కానగర్,బీరప్పగడ్డ డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజ్ పైప్ లైన్ల పనులు పూర్తి అయిన వీధులలో సిసి రోడ్ల కొరకు,స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల కొరకు, కమ్యూనిటీ హాల్లో కొరకు నిధులు కేటాయించాల్సిందిగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ గౌడ్ శ్యామ్ బాలు,తదితరులు పాల్గొన్నారు.

## కప్పల బంధంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి,లు తనిఖీ



**ఖమ్మం,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధంలో సిసిరోడ్లు,డ్రైనేజీ సమస్యలను గ్రామ ప్రజల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు.ఇతర సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.కరెంటు పోల్స్ వైర్ సిస్టం సరిగ్గా లేకపోవడం గమనించి,అడిగి తెలుసుకున్నారు.పేదల వెంట ఎప్పుడూ మన కాంగ్రెస్ పార్టీ ఉంటదని తెలిపారు.అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని చెప్పి వాగ్దానం చేశారు.ఆకస్మికంగా కప్పల బంధం అంగనవాడి కేంద్రంలో సందర్శించి అక్కడ టీచర్ భారతితో పిల్లలకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని,గర్భిణీలకు,పిల్లలకు పోషక పదార్థాలు ఉంటే ఆహారాన్ని అందించాలని సూచించారు.అనంతరం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి, రెండో వార్డ్ కౌన్సిలర్ బీరవల్లి మాధవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకుమారుడు ప్రశాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)**హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా కుమారుడు ప్రశాంత్, అనుపమరెడ్డి,ల వివాహం నానక్ రామ్ గూడలోని ప్రధాన్ కన్వెన్షన్ లో శనివారం ఘనంగా జరిగింది.వివాహానికి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,మేకల రామకృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి,జై.రవి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జడ్జి సూరేపల్లి నంద,మాధవరావు దంపతులకు వారు అభినందనలు తెలియజేశారు.ఈ వివాహానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల చెందిన వివిధ పార్టీల నాయకులు,ఎమ్మెల్యేలు,మాజీ జడ్జీలు, న్యాయవాదులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బౌద్ధ భిక్షువుల శాంతి యాత్రకు జై భీమ్ అసోసియేషన్ ఘన స్వాగతం





**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ కర్ణాటకలోని గుల్బర్గా నుండి తెలంగాణలోని నాగార్జునసాగర్ బుద్ధవనం వరకు థాయిలాండ్-ఇండియా బౌద్ధ భిక్షువులు చేపట్టిన శాంతియాత్ర (ధమ్మయాత్ర)కు ఉప్పల్ లో జై భీమ్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఘన స్వాగతం పలికారు.ఈ ధమ్మయాత్ర శనివారం ఉదయం రామంతాపూర్ లోని సెయింట్ జాన్ రీజినల్ సెమినరీ చర్చ్ నుండి బయలుదేరి ఉప్పల్ రింగ్ రోడ్డులోని నాలెడ్జి పార్క్ లో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది.బాబాసాహెబ్ విగ్రహానికి బౌద్ధ భిక్షువులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆ తర్వాత శాంతియాత్ర నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద గల మంగళ గ్రానైట్ మార్ట్ వద్దకు చేరుకుంది.అక్కడ భిక్షువులందరూ కొద్దిసేపు విశ్రాంతి తీసుకోగా వారికి ధమ్మపద ఫీలోమత్ సొసైటీ(డీ.పీ.ఎస్)సభ్యులు మరియు జై భీమ్ అసోసియేషన్ సభ్యులు తాగు నీరు,పండ్లు,బిస్కట్ లను పంపిణీ చేశారు.ఈ యాత్రలో ధమ్మపద ఫీలోమత్ సొసైటీ (డీ.పీ.ఎస్),జై భీమ్ అసోసియేషన్ సభ్యులు,బౌద్ధ ఉపాసికా-ఉపాసకులు, అంబేద్కరిస్టులు మానవీయ వాదులు పలువురు పాల్గొని నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద వారికి వీడ్కోలు పలికారు.

# రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** హెచ్ఎంటి నగర్ డివిజన్ శ్రీరాఘవేంద్రనగర్ కాలనీ ఎంట్రన్స్ లో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కార్పొరేటర్ గా ఉన్న సమయంలో సుమారు నాచారంలో రూ.9 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పనులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతున్నాయని తెలియజేశారు.ఇదే కాకుండా జిహెచ్ఎంసి చివరి స్టాండింగ్ కమిటీలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అభ్యర్థన మేరకు నాచారం రైతు బజార్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు, ఎర్రగుంటలోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దటానికి రెండు కోట్ల 90 లక్షల రూపాయల అనుమతులు పొందడం జరిగిందని తెలియజేశారు.త్వరలోనే ఈ రెండు పనులకు టెండర్ కాగానే పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు.ఇదే కాకుండా హెచ్ఎంటినగర్ పెద్ద చెరువును 30 కోట్ల రూపాయలతో సుందరీకరించినట్లు తొందర్లోనే చెరువును ఖాళీ చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్రనగర్ కాలనీవాసులు మక్తాల శేఖర్ గౌడ్, సంఘం యాదగిరి,విట్టల్ యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఆడపడుచు కుమారుని వివాహానికి ముఖ్య అతితిగా హాజరైన సిరూర్ సర్పంచ్ మారుతి





**అందోల్,ఫిబ్రవరి21 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ తిరుమల తిరుపతి కళ్యాణ మండపం లో జరిగిన వివాహ మహోత్సవానికి షాపురం రామయ్య హనుమ్మ, కూతురు జన్మలా విజయ భర్త, శంకరయ్య పెద్ద కుమారుడు సంతోష్ కుమార్ వివాహం పెండ్లి కూతురు రేణమ్మ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.సిరూర్ గ్రామ ఉపసర్పంచ్ శివకుమార్ వచ్చిన ప్రతి ఒక్కరికి బందు మిత్రులు రాజకీయనాయకులకు పార్టీలకు అతితంగా వచ్చిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలికారు. రాయికోడ్ మండలం నుంచి మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన అభిమానులు.బంధుమిత్రులు తన అభిమాన్నని చాటారు.ఈవివాహం కార్యక్రమంకు హాజరైన సర్పంచ్,గ్రామ ప్రజలు బందు మిత్రులకు, ఉపసర్పంచ్ యువనాయకుడు శివకుమార్ ముదిరాజ్ హృదయపూర్వక డబ్యావాదములు తెలియచేసారు.

## కేంద్ర ప్రభుత్వ పీఎం రాహత్ పథకం రోడ్డు ప్రమాద బాధితులకై రక్షాకవచం..



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి21(సూర్యరేఖ)** దేశంలో ప్రతి నిత్యం ఎక్కడో చోట జరుగుతోన్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రమాద బాధితులను ఆదుకొని కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో బాధితుల రక్షాకవచంలా ఉండే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 'పీఎం రాహత్' పథకం తీసుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి డబ్బు లేక ప్రాణాలు కోల్పోవద్దని మోదీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకోనుందని అన్నారు. ప్రమాద బాధితులకు ప్రమాదం సంభవించినప్పటి నుండి 7రోజుల వరకు రూ.1.5లక్షల క్యాష్ లెస్ వైద్యం అందించేలా కొత్త పథకం తీసుకు రావడం జరిగిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ 'పీఎం రాహత్' పథకం రోడ్డు ప్రమాద బాధితులు ఆస్పత్రులల్లో చేరిన వెంటనే ఆస్పత్రులు చికిత్స అందించడం తప్పనిసరి చేసినదని అన్నారు.ఆయా ఆస్పత్రిలో సదుపాయాలు లేకపోతే వేరే ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్ల భాద్యత ఆస్పత్రిదె అని తెలిపారు.ప్రమాద బాధితులకు చికిత్స అందించిన ఆస్పత్రులకు 10 రోజుల్లోపు కేంద్రం చెల్లింపులు జరుపుతోందని బోహిని దర్శన్ తెలిపారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం..




**నిజాంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందించాలని టెలివిజన్ కు మరియు మొబైల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉండేలా చూడాలని, విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిజాంపేట మండలం రాంపూర్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఈశ్వరయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జున్, సుకన్య నరేష్ కుమారస్వామి సయ్యద్ తల్లిదండ్రులు బాలలక్ష్మి రేఖ సౌందర్య హమీద శోభ ఏఎన్ఎంమమత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం




**సదాశివనగర్,ఫిబ్రవరి21(సూర్యరేఖ).** తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్,లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో క్రింది విషయాలు చర్చించడం జరిగింది.ముఖ్యంగా ప్రభుత్వ ఆదేశాను సారం పరీక్షా సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారం ఉండవలసిన అవసరం ఉంది. అదేవిధంగా విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన పదార్థాలను అందించాలి,టీవీ మొబైల్ వంటి డివైసెస్ కి విద్యార్థులను దూరంగా ఉంచాలి ప్రత్యేక గదిలో వారు చదువుకోవడానికి ఏర్పాటు చేయాలి, ఇతర విద్యార్థులతో తమ పిల్లలను పోల్చుకోకూడదు కఠినతరమైన అంశాలను విద్యార్థులు ఉపాధ్యాయులతో చర్చించాలని తెలిపారు.పదవ తరగతి విద్యార్థులకు ఈ మధ్యకాలంలో పూర్తయిన గ్రాండ్ టెస్ట్ వన్ గ్రాండ్ టెస్ట్ 2 ఫలితాలను తల్లిదండ్రులతో చర్చించడం జరిగింది.ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కూడా పాఠ్యాంశాలు పూర్తయినందున వారిపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతిరోజు ఒకటి రెండు పాఠ్యాంశాలను చదివే విధంగా చూడాలని కోరడం జరిగింది.మోడల్ స్కూల్ కి సంబంధించిన అడ్మిషన్ టెస్ట్ ఫిబ్రవరి 28న చివరి తేదీ కావున తమకు తెలిసిన వారిచే అప్లికేషన్ చేయించాల్సిందిగా కోరడం జరిగింది.

# సవాలు విసిరి వెన్నుచూపిన ఎమ్మెల్యే..

**కామారెడ్డి కాలేజీ భూముల అవినీతిపై కాంగ్రెస్ ధ్వజం..**

**కామారెడ్డి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. అవినీతి ఆరోపణలపై చర్చకు రావాలని సవాలు విసిరి,తీరా సమయం వచ్చేసరికి హౌస్ అరెస్ట్ పేరుతో ఎమ్మెల్యే వెనకడుగు వేశారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు నాయకులు ఐరేని సందీప్ కుమార్,పట్టణ అధ్యక్షులు పండ్లరాజు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,లు ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు.మా నాయకుడి ఇంటి పత్రాల ఆరోపణకు ఈగో సాక్ష్యం పత్రాలు చూపిస్తున్నాం, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లేవనెత్తిన ప్రధానాంశాలు ఇవే..కమిటీలో సభ్యత్వంపై ప్రశ్నలు అసలు కాలేజీ పరిరక్షణ కమిటీలో ఎమ్మెల్యే మెంబర్గా ఎలా అయ్యారో సమాధానం చెప్పాలి..మీ తండ్రి కె.పి.రాజారెడ్డి కోశాధికారిగా,మీరు సభ్యులుగా ఉన్న కమిటీలో జరిగిన అక్రమాలకు మీరే బాధ్యత వహించాలి..మీ మిత్రుడైన అరోరా కాలేజీ యాజమాన్య కుటుంబానికి ఈ కమిటీలో చోటు ఎలా కల్పించారు.?భూ పత్రాల మాయాజాలం రూ.6కోట్ల అప్పుకాలేజీ భూములకు సంబంధించిన పత్రాలు మీ తండ్రి వద్ద ఉండగా అవి అరోరా కాలేజీ యాజమాన్యం చేతికి ఎలా వెళ్లాయి.?ఆ పత్రాలను బ్యాంకులో కుదువ పెట్టి 6 కోట్ల రూపాయల అప్పు తీసుకున్న మాట వాస్తవం కాదా.? అందులో మీ వాటా ఎంతో ప్రజలకు చెప్పాలి..కొత్త వారికి కమిటీలో సభ్యత్వం ఇచ్చిన వెంటనే పాత కమిటీ సభ్యులందరూ ఎందుకు రాజీనామా చేశారు.? ప్రభుత్వ సంస్థలకు ఇచ్చిన భూముల లెక్కలేవి.? సబ్‌స్టేషన్, ఎఫ్.సి.ఐ గోదాం,ఆర్ అండ్ బి,టెక్రియల్ సబ్‌స్టేషన్‌లకు కేటాయించిన భూములు లెక్క చెప్పండి..

# మల్లాపూర్ డివిజన్ సమస్యలను పరిష్కరించాలి

**నాచారం డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్,ను కలిసిన నెమలి అనిల్ కుమార్**



**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ లో జరిగిన బస్తీబాట సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టడానికి గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక చొరవ చూపారు.శనివారం నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ని కలిసి బస్తీబాట కార్యక్రమంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వినతి పత్రం రూపంలో అధికారికంగా అందజేశారు.ప్రజల న్యాయమైన సమస్యలను వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా కోరారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాదు వాటికి పరిష్కారం తీసుకురావడమే మా బాధ్యత. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,వారి గొంతుకగా నిరంతరం పోరాడుతాం"అని తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ప్రజల పక్షాన నిలిచే నాయకత్వం ఇదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్, హరికృష్ణ,సురేష్ పాల్గొని ప్రజల తరపున తమ సంపూర్ణ మద్దతును తెలిపారు.

# శ్రీశ్రీ కాశ్మీర మహాక్షేత్రం (కల్లూరు అప్పయ్య)గుడిలో ఉండి లెక్కింపు



**ఖమ్మం,ఫిబ్రవరి21 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పురస్కరించుకొని కల్లూరు మున్సిపల్ పరిధిలోని పుల్లయ్య బంజరు సమీపంలోని అప్పయ్యగుడి లో ఉండి లెక్కింపు కార్యక్రమం శుక్రవారం లెక్కింపు నిర్వహించినారు. గుడి ఆదాయం ఈ మార్గాల ద్వారా,చిరు వ్యాపారులు దుకాణములు నిర్వహించివారు అభిషేకములు, కొబ్బరికాయలు మిఠాయి దుకాణములు జాయింట్ వీల్స్ మరియు గత సంవత్సర ఆదాయం రూ.7, 62,597,00 రాగా ఈ సంవత్సర ఆలయం ఉండి లెక్కింపు ఆదాయం రూ.7, 45,809,00లు వచ్చింది.గత సంవత్సరం కంటే ఈ సంవత్సర 16,788,00 తగ్గిన ఆదాయం 16,788,00/-ఉండీ లెక్కింపు ఈ కార్యక్ర మంలో డివిజనల్ ఇన్స్పెక్టర్, ఆర్.సమత, దేవాలయ మేనేజర్,ఎస్.వి.డి, ప్రసాద్, ఆలయ అర్చకులు సురేష్ పి.శర్మ,,గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన సతీష్ బిడ్ల..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** జియాగూడ నివాసి పేరుగాంచిన,ప్రఖ్యాత పహల్వాన్ లడ్డూ పహల్వాన్ కుమారుడు సంజయ్ పహల్వాన్ కుమార్తె వివాహ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బిడ్ల పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో,పిల్లాపాపలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ దీవించడం జరిగిందన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన సతీష్ బిడ్ల..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** జియాగూడ నివాసి పేరుగాంచిన,ప్రఖ్యాత పహల్వాన్ లడ్డూ పహల్వాన్ కుమారుడు సంజయ్ పహల్వాన్ కుమార్తె వివాహ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బిడ్ల పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో,పిల్లాపాపలతో,సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ దీవించడం జరిగిందన్నారు.

# “మాతృభాషతోనే మనుగడ“భాషే మన బలం,భాషే మన భవిష్యత్తు

**ఆచార్య మసన చెన్నప్ప**

**భాషా నైపుణ్యాలతో అపార ఉపాధి అవకాశాలు..**

**ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్ కుమార్**







**ఉప్పల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రిన్సిపాల్,డాక్టర్ కె. విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా తెలుగు సహాయాచార్యులు,జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ...భాషా వైవిధ్య పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు.ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు విభాగాధ్యక్షులుగా పదవీ విరమణ చేసిన ఆచార్యులు,ఆర్షకవి మసన చెన్నప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాతృ భాషతోనే మనుగడభాషే మన బలం,భాషే మన భవిష్యత్తు అని పేర్కొన్నారు.మాతృభాషే మన సంస్కృతి,మన ఆత్మ,దానితోనే మన గుర్తింపుభాషతోనే మన ఆలోచనలకి రూపం మన భావాలకి అర్థం. మాతృభాషను కాపాడుకోవడం అంటే మనుగడ ను కాపాడుకోవడమే. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ. బోధన పత్రికలు ప్రసార రంగం సృజన రంగం అనువాదం ప్రచారం ప్రజా సంబంధాలు ప్రభుత్వపాలన, వ్యాపార దౌత్య, పర్యాటక రంగాలలో భాషా నైపుణ్యాలు గల వారికి విస్తృత ఉపాధి అవకాశాలు కలవని పేర్కొన్నారు. నివేదికా రచన,వ్యాసరచన,లేఖా రచన,గీత కవిత్వ రచన,అంతర్జాల బ్లాగుల రచన చేయగలవారికి అనేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ...భాషా వైవిధ్యం మన బలం,కానీ మాతృభాష మన మూలమన్నారు. భాష మన వ్యక్తిత్వానికి చిరునామా అనీ,భాష మన సాంస్కృతిక వాహిక అనీ బహుభాషల అధ్యయనంతోనే భవిష్యత్తు అన్నారు.ఆంగ్ల సహా ఆచార్యులు డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ... భాష మన అస్తిత్వ,పత్రీక అనీ,భాష కోసం జరిపిన ఆత్మగౌరవ పోరాటాలను చరిత్ర మరవదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సిహెచ్ సత్యనారాయణ డా.జి.తిరుపతయ్య, పి.విజయ్ కుమార్,డా. వి.శ్రీనివాస రావు,డా.ఆర్ చంద్రసాగర్ డా.పి. వెంకటేశ్వర్లు తదితరులు హాజరు కాగా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్ తెలుగు ఉపాధ్యాయులు నీరజ శైలజ లక్ష్మారెడ్డి కృష్ణయ్య, కన్నయ్య,లు పాల్గొన్నారు. అనంతరం ప్రతి విద్యార్థి మాతృభాషను గౌరవించి దానిని దైనందిన జీవితంలో వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేధస్సుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ఎల్ఐఈటి కాలేజీలో ఉచిత సెమినార్






**హిమాయత్ నగర్,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేధస్సు రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై టెక్స్ అకాడమీ వారిచే హిమయత్ నగర్ లో గల లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఉచిత సెమినార్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు.ఈ ఉచిత సెమినార్లో బాగంగా లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ(ఈ.సి.ఈ) విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.టెక్స్ అకాడమీ లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులకు(ఆధునిక ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో కృత్రిమ మేధస్సు గురించి తెలియజేసారు.ఈ సందర్భంగా లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్.కె.సింగ్ మాట్లాడుతూ...ఈ ఉచిత సెమినార్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఉచిత సెమినార్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్య వాదాలు తెలియ జేసారు.అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్, మాట్లాడుతూ...ఈ ఉచిత ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ డిజైన్ లో కృత్రిమ మేధస్సు పాత్ర సామర్థ్యాన్ని పెంచుతుందని మేనేజ్ మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసారు.లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ డా.షేక్ మహ్మద్ రసూల్ (ఈ.సి.ఈ)విభాగాధిపతి కృత్రిమ మేధస్సు రంగంలో ఉన్న ఉద్యోగాలు,అవకాశాల గురించి తెలియజేశామన్నారు. విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు.పవన్ కుమార్ నెర్సు సాఫ్ట్ వేర్ డెవలపర్ కమ్ ట్రైనర్ మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఎలక్ట్రానిక్ పరికరాల లోపాలను గుర్తించడాన్ని మెరుగుపరుస్తుంది. కీలకమైన తనిఖీ పాయింట్లలో ఖచ్చితత్వం, సామర్థ్యం మరియు స్కేలబిలిటీని పెంచడంలో సహాయపడుతుంది.ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ డిజైన్ లో కృత్రిమ మేధస్సు పాత్ర సామర్థ్యాన్ని పెంచుతుంది.ఈ కార్యక్రమంలో టెక్స్ అకాడమీ సిబ్బంది,లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (ఈ.సి.ఈ) విభాగం అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు






**ఖమ్మం,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** పెనుబల్లి మండల పరిధిలో అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులో ప్రొఫెసర్ ఐవి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ సంప్రదాయ పంటలైన పత్తి,మిరప వరి పంటలు కాకుండా ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని, ఆయిల్ పామ్ పంటకి కోతుల బెడదా తక్కువ, ప్రకృతి వైపరీత్యాల నుండి తట్టుకుంటుంది. మరియు మార్కెట్ సదుపాయం ఉన్న పంట అని తెలిపారు.ఆయిల్ పామ్ లో చేపట్టాల్సిన ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం,కలుపు యాజమాన్యం మరియు చీడ పీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి జి.నగేష్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి శంకర్,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ నాగలక్ష్మి,యుగందర్,డ్రిప్ ప్రతినిధులు టి.సుమన్,డి సురేష్,రైతులు పాల్గొన్నారు.

## త్వరితగతిన తాగునీటి పైపు లైన్ల మరమ్మత్తులు

**మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు**

**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో సరఫరా చేయనున్న మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ ల లీకేజీల కారణంగా దెబ్బతిన్న తాగునీటి పైపు లైన్ల మరమ్మత్తులను త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్,భాగ్యనగర్ కాలనీ,స్టేషన్ రోడ్,ఆర్కె-1,సుభాష్ నగర్ ప్రాంతాలలో మెజర్ పైప్‌లైన్ల లీకేజీల కారణంగా పైప్‌లైన్ దెబ్బతిని గత 15 రోజులుగా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగిందన్నారు. పైపులైన్ లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని మరో వారం రోజుల్లో లీకేజీ పనులు పూర్తవుతాయని స్పష్టం చేశారు. ఆయా వార్డ్ ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా, వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయటం జరుగుతుందనీ తెలిపారు.పైపు లైన్ల లీకేజీ పనులను మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అసౌకర్యానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## నూతన హంగులతో ప్రారంభమైన ఏసీ కన్వెన్షన్..




**నిజాంపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో చల్మెడ గ్రామానికి చెందిన మామిడి జ్యోతి గిర్మాయ,ల ఆధ్వర్యంలో మామిడి జ్యోతి ఏసీ కన్వెన్షన్ ప్రారంభించడం జరిగింది.ఈ ఏసీ ఫంక్షన్ హాల్ జిల్లాలో ఎక్కడలేని విధంగా నూతన హంగులతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఫంక్షన్ హాల్ కు ఏర్పాటు చేసిన గిర్మాయను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలో ధన్వాడ యువ రచయితకు ఘన సత్కారం..



**ధన్వాడ ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలో రంగస్థల నటుడు..యువ రచయిత ధన్వాడ వాసి మొల్క మొల్ల బాలకృష్ణగౌడ్,ను ఘనంగా సత్కరించారు.. శనివారం విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ కవుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు.ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొన్న ఈ మహాసభలో నిర్వాకులు బాలకృష్ణగౌడ్ తెలుగు భాషకు చేస్తున్న సేవలను గుర్తించి శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రం జ్ఞాపికను అందించారు. బాలకృష్ణగౌడ్ రంగస్థల నటనతో పాటుగా తెలుగు భాషలో వివిధ రచనలు చేశారు.ఆయన రచనలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ కవుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మహాసభలకు ఆహ్వానించారు.ప్రపంచ మహాసభలో ప్రశంస పత్రం అందుకున్న బాలకృష్ణ గౌడ్ ను పలువురు అభినందించారు.ఇంకా భవిష్యత్తులో రాణించాలంటూ ఆకాంక్షించారు.

## త్వరితగతిన తాగునీటి పైపు లైన్ల మరమ్మత్తులు

**మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు**

**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో సరఫరా చేయనున్న మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ ల లీకేజీల కారణంగా దెబ్బతిన్న తాగునీటి పైపు లైన్ల మరమ్మత్తులను త్వరితగతిన చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్,భాగ్యనగర్ కాలనీ,స్టేషన్ రోడ్,ఆర్కె-1,సుభాష్ నగర్ ప్రాంతాలలో మెజర్ పైప్‌లైన్ల లీకేజీల కారణంగా పైప్‌లైన్ దెబ్బతిని గత 15 రోజులుగా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగిందన్నారు. పైపులైన్ లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయని మరో వారం రోజుల్లో లీకేజీ పనులు పూర్తవుతాయని స్పష్టం చేశారు. ఆయా వార్డ్ ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా, వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయటం జరుగుతుందనీ తెలిపారు.పైపు లైన్ల లీకేజీ పనులను మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ అసౌకర్యానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## ఈ నెల 23వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతథం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతదంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రజలు,దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని,తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

# మోడల్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం






**పాఠశాలలో నేర్చుకున్న విలువలు,క్రమశిక్షణ భవిష్యత్తు జీవితానికి మౌలికం..ప్రిన్సిపాల్ సారా తస్నీం**

**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే ఎక్కడైనా విజయాలు సాధించవచ్చని,పాఠశాలలో నేర్చుకున్న విలువలు,క్రమశిక్షణ భవిష్యత్తు జీవితానికి మౌలికం అవుతాయని మోడల్ (ఆదర్శ) పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ అన్నారు. శనివారం మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి,ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు (సయొనారా) సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చడంలో అమూల్యమైన కృషిచేసిన తమ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సందడి చేస్తూ ప్రదర్శించిన చిరస్మరణీయమైన సాంస్కృతిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తులు ధరించి జానపద,సినిమా పాటలకు చేసిన నృత్యాలు అందరినీ అలరించి ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పి పరీక్ష పెడతారని,జీవితం పరీక్ష పెట్టీ పాఠాలు నేర్పిస్తుందని వాటిని సహనంతో ఎదుర్కొంటే భవిష్యత్తు వెలుగులా మారుతుందని స్పష్టం చేశారు. పాఠశాలకు విద్యార్థులకు మధ్య ఉన్న అనుబంధానికి వీడ్కోలు కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. జీవన ప్రయాణంలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు, వారు నిర్వహించే పరీక్షలు వ్యక్తికి విద్యా పరంగా దారిదీపికగా నిలుస్తాయని,రోజువారీ జీవనంలో ఎదురయ్యే కష్టాలు,పరిస్థితులు అనుభవాలు, ఒడిదుడుకులు జీవిత పాఠాలుగా నేర్పించి మనిషికి నిజమైన గురువులుగా మారుతాయని అవే పాఠాలు చెప్తూ మనల్ని మరింత బలంగా తీర్చిదిద్దుతాయంటూ ఆమే వ్యాఖ్యానించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా, పట్టుదల,ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏదీ లేదని,మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. విద్యార్హతలతో పాటు అనుభవజ్ఞులైన 25మంది ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నారని,వారి కృషితోనే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలను సాధిస్తూ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తున్నాయని,అందులో మందమర్రి పట్టణ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలిచిందని అందుకు సహకరించిన జిల్లా కలెక్టర్,జిల్లా విద్యా అధికారులు, ప్రతీ ఒక్క అధ్యాపకుల కృషితోనే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 194మోడల్ పాఠశాలలు ఉన్నాయని,రాష్ట్రంలోనే మొదటి స్థానంతో మన పాఠశాల పేరు మారు మ్రోగాలని,ప్రతి ఒక్క విద్యార్థి జిపిఏ సాధించి మందమర్రి మోడల్ పాఠశాల పేరును ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు,ఎదుగుదలపై గర్విస్తూ వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ మల్లయోధులను సమాజ హితం కోసం తయారు చేస్తాం






**కే.గోవర్ధన్.**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో 13వ చిత్రపతి శివాజీ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఫైనల్ పోటీలు హిందూ వాహిని భాగ్యనగర్ ఆధ్వర్యంలో నిర్వాహకులు కే.గోవర్ధన్ పహిల్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఫైనల్ ముగిపు పోటీల వేడుకలు ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని చిత్రపతి శివాజీ కేసరి టైటిల్ విజేతలకు వివిధ విభాగాల వారీగా వీర్ శంభాజీ టైటిల్,బాల్ కేసరి టైటిల్ వీర్ నారి తారాబాయి మహిళా టైటిల్ జ్ఞాపికలను ప్రత్సాహక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ..నేటి యువతను కుస్తీ పోటీలకు ప్రోత్సహించేందుకు భావితరాలకు యువ మల్లయోధులను తయ్యారు చేసి సమాజానికి ఉపయోగపడేలా నగర,రాష్ట్ర దేశ స్థాయిల్లో వారి ప్రతిభను ప్రపంచానికి చాటాలనే ఉద్దేశ్యంతో కుస్తీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.నిర్వాహకులు కే.గోవర్ధన్ పహిల్వాన్ మాట్లాడుతూ.. యువ మల్లయోధులను సమాజ హితం కోసం తయారు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రతినిధులు పలువురు ప్రముఖులు,పహిల్వాన్తో పాటు సంఘ సేవకులు బండారి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృత్ హైదరాబాద్..సురక్షిత్ హైదరాబాద్" అంశంపై సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు


**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** నగరంలో సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా చేపట్టిన "జాగృత్ హైదరాబాద్..సురక్షిత్ హైదరాబాద్"కార్యక్రమంలో భాగంగా,ఖైరతాబాద్ జోన్ పోలీసులు మరియు హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ విభాగం సంయుక్తంగా అబిడ్స్లోని ప్రగతి మహావిద్యాలయం(డిగ్రీ & పీజీ కళాశాల)లో భారీ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎం.శ్రీనివాసులు,ఐ.పి.ఎస్ (అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్,క్రైమ్స్&ఎస్.ఐ.టి,హైదరాబాద్ సిటీ), అతిథులుగా వి.అరవింద్ బాబు (డి.సి.పి,సైబర్ క్రైమ్ యూనిట్,హైదరాబాద్ సిటీ) హాజరయ్యారు. సదస్సులో భాగంగా అధికారులు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలపై ప్రజలను,విద్యార్థులను అప్రమత్తం చేశారు.ముఖ్యంగా:..పెట్టుబడి మరియు




పార్ట్-టైమ్ ఉద్యోగ మోసాలు: సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ ఆఫర్ల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.

**డిజిటల్ అరెస్ట్ మోసాలు..**

చట్టాన్ని అమలు చేసే సంస్థల పేరుతో వచ్చే నకిలీ కాల్స్ను నమ్మవద్దని కోరారు.మ్యూల్ అకౌంట్స్ తెలియని వ్యక్తులకు లేదా డబ్బు ఆశ చూపే వారికి మీ బ్యాంక్ ఖాతాలను ఇవ్వకూడదని,అవి సైబర్ నేరాలకు సాధనాలుగా మారుతాయని హెచ్చరించారు.ఏపీకే (ఏపీకే )మాల్వేర్ తెలియని




లింక్ల ద్వారా యాప్లను డౌన్లోడ్ చేయవద్దని తెలిపారు.పోలీసుల సూచనలు చేస్తూ..తెలియని ఏపీకే ఫైళ్లు లేదా రిమోట్ యాక్సెస్ యాప్లను డౌన్లోడ్ చేయవద్దు. బ్యాంక్ వివరాలు,పిన్,ఓటీప లేదా పాస్వర్డ్ను ఎవరితోనూ పంచుకోవద్దు. ఉద్యోగ లేదా లోన్ ఆఫర్లను అధికారికంగా ధృవీకరించుకున్న తర్వాతే స్పందించండి అని అవగాహన కల్పించారు.

### కులము,ఆదాయం,నాన్ క్రిమి లేయర్ సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వాలని తహసిల్దార్ కు నిరుద్యోగ జేఏసీ నాయకులు వినతి




**ధన్వాడ,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** కులము,ఆదాయం నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు సకాలంలో ఇవ్వాలని కోరుతూ శనివారం నిరుద్యోగ జేఏసీ నాయకులు తహసిల్దార్ సింధుజకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కుజూరత్అలి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈనెల 25వ తారీకు వరకు ఓటిఆర్ వన్ టైంరిజిస్ట్రేషన్ చేసుకోవాలని,నిబంధన విధించడం జరిగింది. కావున మండలంలోని వివిధ గ్రామాల నిరుద్యోగులు కులము,ఆదాయము,నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.కావున మండలంలోని నిరుద్యోగ యువకులకు సకాలంలో కులము,ఆదాయం,నాన్ క్రిమిలేయార్ సర్టిఫికెట్ కోసం ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా మంజూరు చేయాలని అదేవిధంగా సర్టిఫికెట్ కోసం నిరుద్యోగ యువకులకు ఇబ్బంది కలగకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మార్వో సింధుజ గారికి వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో నిరుద్యోగ జాక్ నాయకులు బాలకృష్ణ, సుధాకర్,శ్రీను,విజయ్ కుమార్,నందకిషోర్ తేజ, మరియు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు

### విద్యార్థులకు జ్ఞానాన్ని,మార్గాన్ని అందించడం ఉపాధ్యాయుల పాత్ర...

**వాటిని వినియోగించుకుని ముందుకు సాగడం విద్యార్థుల బాధ్యత..**



**నాంపల్లి,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** : విద్యార్థులకు జ్ఞానాన్ని,మార్గాన్ని అందించడం వరకే ఉపాధ్యాయుల పాత్ర అని,వాటిని వినియోగించుకుని ముందుకు సాగడం విద్యార్థుల బాధ్యత అని,ఈ క్రమంలో విద్యార్థులు ఎంతగా శ్రమిస్తే అంత గొప్ప ఫలితాన్ని సాధిస్తారని విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) రాష్ట్ర ప్రతినిధి బీరప్పగారి గాలయ్య తెలిపారు.ఈ సందర్భంగా సూర్యరేఖ ప్రతినిధితో మాట్లాడుతూ..విద్యార్థులకు హితవు పలుకుతూ...హోదా,దర్పం ప్రదర్శిస్తూ ఆనందించే వ్యక్తులకు దూరంగా ఉండండని,బదులుగా విలువలను పాటించే వ్యక్తులతో స్నేహం చేయండి,తమకు తెలిసిన గొప్ప విషయాలనూ భేషజాలు లేకుండా పంచుకునే వారితో కలుపుగోలుగా ఉండండి అని హితవు పలికారు. విజయాన్నిసాధించేవారు విభిన్నమైన పనులు చేయకున్నా అందరు చేసే పనిని విభిన్నంగా చేస్తారన్నారు. విజయం ఎలా సాధించాలో చాలా మందికి తెలుసు,తరువాత ఏమి చేయాలో ఎలా ప్రవర్తించాలో కొద్ది మందికి మాత్రమే తెలుసునాని పేర్కొన్నారు.విజయం కొరకు ప్రత్నిస్తూనే ఉండాలి,ఎదురుచూస్తూనే ఉండాలి,చివరివరకు ప్రయత్నం కొనసాగుతూ నే ఉండాల అని సూచించారు.ఓటమిలోనూ అది తీసుకువచ్చే నిరాశలోనూ గొప్ప అవకాశం దాగి ఉన్నదని తెలుసుకోవాలని,ఓటమి అనే నివురు లోపల విజయం అన్న నిప్పుకణిక దాగి ఉందన్నారు.మనలని గొప్పవాడిని చేసే అర్హత పొరుగువాడికి ఉండదు.కొంతమంది అపజయానికి కారణం తెలుసుకుంటారు.దాని మీద దృష్టి కేంద్రీకరిస్తూ అపజయానికి కారణ అయిన పనిని తిరిగి చేయరని,అయినా దృష్టిని మళ్ళించి ఆపైన ఏముందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే విజయానికి మార్గం సుగమం ఔతుందిన్నారు.తద్వారా విజయం మీకు అహ్వానం కూడా పలుకుతుందని బీరప్పగారి గాలయ్య తెలిపారు.

### కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి21 (సూర్యరేఖ)** కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ సమావేశాలు ,అభివృద్ధి పనులు, ఐసీఏఆర్-నార్మ్ లో కొత్త భవనాల ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాధ విజయ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు కాకులారం కృష్ణ,యువమోర్చ అధ్యక్షులు సులిగే మణికంఠ,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో స్వాగతం పలికారు.

# హన్మజీపేట్ లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశనికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన బొడ్డు మౌనిక సురేష్,రాయికల్ మండల కిష్టం పెట్ గ్రామానికి చెందిన పెరుమాండ్ల భూమాగౌడ్ కొడుకు రాజేష్ గౌడ్ సంధ్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశంను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.జగిత్యాల పట్టణంలో 4500 డబల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించాం పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందని అన్నారు. అర్హులైన అందరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామ గ్రామాన పండగ వాతావరణం నెలకొంది అని అన్నారు గ్రామంలో 20ఇండ్లకు గాను 19 ఇండ్లు నిర్మాణ దశలో ఉండడం ఆనందంగా ఉంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మీ పథకంలో భాగంగా మంజూరైన ప్రొసీడింగ్ లకు సైతం నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి జి.ఓ ఇచ్చారని లబ్ధిదారులకు మంచి శుభవార్త అని అన్నారు.ప్రభుత్వంతో పని చేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బొడ్డు దామోదర్ అంజా గౌడ్ నక్కహరీష్ శేఖర్,మాజీ ఎఎంసీ డైరెక్టర్ తిరుపతిగౌడ్ ఆదిరెడ్డి,సల్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్తయ్య పురుషోత్తం,సత్తవ్వ రాము చిరుత మహేశ్ మంచాల మల్లేశం,బొడ్డు రత్నాకర్ పొన్నాల మధుసూదన్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అంగన్వాడి కేంద్రాలు

**ముగ్గురు,నలుగురు పిల్లలతోనే కేంద్రాల నిర్వహణ..**

**11దాటిన కేంద్రంలో కనిపించని టీచర్**




**ధన్వాడ,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)**అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ధన్వాడ మండలంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది..ఐసిడిఎస్ అధికారులు ఎప్పుడు వస్తారు..ఎప్పుడు పోతారు తెలియని పరిస్థితి ఉంది..దీంతో కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయింది.అంగన్వాడి కేంద్రాల టీచర్ల విధుల నిర్వహణ సైతం ఇష్టానుసారంగా చేస్తున్నారంటూ విమర్శలు వస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.మండల కేంద్రమైన ధన్వాడలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ సరిగాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రతి కేంద్రంలో పది మంది పిల్లల సంఖ్య కన్నా ఎక్కువ ఉండడం లేదని,ఈ విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు ధన్వాడలో శనివారం ఓఅంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించగా ఆ కేంద్రంలో 11దాటిన అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాలేదు.అంతేకాకుండా పిల్లల సైతం కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. విధుల్లోకి టీచర్ రాకపోవడంతో ఆయా కేంద్రాన్ని నిర్వహించారు.ఈ విషయంపై అక్కడున్న ఆయాను వివరణ కోరగా సెలవులో ఉందని ఒకసారి..లేదు ఇంకా కొద్దిసేపులో వస్తుందంటూ చెప్పుకోచ్చారు.. సరైన సమాధానం చెప్పడంలో దాటవేశారు. సంబంధిత టీచర్ ను ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోన్ అందుబాటులోకి రాలేదు..ఇలా మండల కేంద్రంలోనే పలు అంగన్వాడి కేంద్రాలు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయని విమర్శలున్న అధికారులలో చలనం రావడం లేదు.

# అనుమతి లేకుండా చర్లపల్లిలో చెట్ల నరికివేత..పట్టించుకోని అటవీశాఖ




**ధన్వాడ,ఫిబ్రవరి 21(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ ఆవరణలో కానీ..ప్రభుత్వ పాఠశాలలో కానీ చెట్లను నరికి వేయాలంటే కఠిన నిబంధనలు ఉన్నాయి..ఇవి ప్రభుత్వ ఆస్తులకు సంబంధించినవిగా నిబంధన ఉంది చెట్లను నరకాలంటే గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం తో పాటుగా అటవీశాఖ అనుమతులు పొందాలి, కానీ ధన్వాడ మండలం చర్లపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి చట్టానికి విరుద్ధంగా చెట్లను నరికి వేయించడంపై గ్రామస్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ముందు..ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను నరికి వేయించారు.అయితే వీటిని నరికి వేయాలంటే ముందుగా పంచాయతీ పాలకవర్గ తీర్మానంతో పాటు అటవీశాఖ అనుమతులు పొందాలి కానీ గ్రామ కార్యదర్శి అవేమి పట్టించుకోకుండా ఇటీవల పంచాయతీ ఆవరణలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చెట్లను నరికి వేయించారు దీనిపై గ్రామంలో తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి.చెట్ల నరికివేతపై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా చెట్లు కొమ్మలు విరిగిపోతున్నందున చెట్లను నరికి వేయించారని చెప్పుకొచ్చారు..చట్టం నరికి వేయడానికి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ఉందా.?అటవీ శాఖ అనుమతులు పొందారా.? నీ ప్రశ్నించగా గ్రామ కార్యదర్శి సరైన సమాధానం చెప్పకుండా దాటవేశారు.

## అక్రమ వే బిల్లులతో తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత..




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాబ్యూరో,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో ఇందన్ పెల్లి అటవీశాఖ చెక్పోస్ట్ వద్ద అక్రమంగా వేబిల్లులు సృష్టించి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న టిప్పర్ను అటవీశాఖ అధికారులు శనివారం ఇందన్ పెల్లి చెక్పోస్ట్ వద్ద పట్టుకున్నారు.టీఎస్ 04యుబి 8546 నంబర్ గల టిప్పర్ లో నకిలీ వేబిల్లుతో అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను ఇందన్ పెల్లి అటవీశాఖ అధికారులు సీజ్ చేసి ఇంధన్ పల్లి రేంజ్ కు తరలించినట్లు తెలిపారు.సెక్షన్ ఆఫీసర్ హనుమంతరావు,బీట్ ఆఫీసర్లు రవికుమార్, పోచయ్య ఈవాహనాన్ని పట్టుకొని ఇంధన్ పల్లి అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

## కేంద్ర మంత్రి వ్యవసాయ శాఖమంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(సూర్యరేఖ) కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ నగరానికి రావడం సంతోషంగా ఉందని బీజేపీ నాయకులు అన్నారు.శనివారం ఆయన రాజేంద్రనగర్ లోని నార్మ్ కు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,పార్టీ జిల్లా కార్యదర్శి కొమురయ్య,బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా రెడ్డి,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్,పార్టీ నాయకులు హరికిషన్, సోల్కర్ రెడ్డి,బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనితా రెడ్డి,అత్తాపూర్ డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షులు షాబాద్ విజయ్,డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్,సీనియర్ నాయకులు రాచూరి రాజశేఖర్,బండారి బాలకృష్ణ రాజశేఖర్ రెడ్డి,కవిత, గౌరీదేవి, కిట్టు,వేణుగోపాల్ రాజు మణికంఠ,ఉపేందర్ రెడ్డి,విజయ్ యాదవ్,శివకుమార్ లో పాల్గొన్నారు.

## జగిత్యాల ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** జగిత్యాల జిల్లాలో ఆర్డీవో కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని,పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని,మీ-సేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారుల ను ఆదేశించారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా,తప్పు ఎంట్రీలు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన,నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,తహశీల్దార్లు రామ్మోహన్,వరందన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి పదవీ విరమణ..


**మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా నాయకుల అభినందనలు**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి21 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కొండగట్టు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించిన నల్ల శాంత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకర్,లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మొదటగా పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలికి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ప్రధానోపాధ్యాయురాలు తన సేవా కాలంలో పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని ఉపాధ్యాయులు గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొందించడంలో ఆమె పాత్ర విశేషమని కొనియాడారు.పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దెశంకర్ మాట్లాడుతూ... విద్యారంగంలో ఆమె నిబద్ధత ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి,మౌలిక వసతుల మెరుగుదలకు చేసిన కృషి అభినందనీయమని అన్నారు.పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. తనకు సహకరించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు.

# దంచి కొడుతున్న ఎండలు





**అల్లాడిపోతున్న ప్రజలు..**
**జాగ్రత్తలు పాటించాలని అంటున్న ఆరోగ్య నిపుణులు..**

**మేడ్చల్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** వేసవికాలం ప్రారంభం దశలోనే ఎండలు మండిపోతున్నాయి.ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఎలా ఉంటాయో అని ప్రజలు భయపడిపోతున్నారు.ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ఎండ దెబ్బ నుండి రక్షణ-వేసవి జాగ్రత్తలు వేసవి కాలం రాగానే భానుడి భగభగలు మొదలయ్యాయి.పెరిగే ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ,డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.ఈ చిట్కాలను పాటిస్తే ఎండాకాలంలో కూడా ఆరోగ్యంగా ఉండవచ్చు.

**నీరు ఎక్కువగా తాగండి..**

వేసవిలో శరీరంలోని నీరు చెమట రూపంలో బయటకు పోతుంది.అందుకే దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగుతూ ఉండాలి.కొబ్బరి నీళ్లు,మజ్జిగ,నిమ్మరసం వంటి సహజ పానీయాలు తీసుకోవడం చాలా ఉత్తమం.కెఫీన్ ఎక్కువగా ఉండే కాఫీ,టీలను తగ్గించడం మంచిది.

**ఆహార నియమాలు..**

తేలికపాటి ఆహారం సులభంగా అరిగే ఆహారాన్ని తీసుకోండి.నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలకు దూరంగా ఉండండి.

**పండ్లు,కూరగాయలు..**

నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ కర్బూజ, కీరదోస,సొరకాయ వంటి వాటిని డైట్‌లో చేర్చుకోండి.రోడ్డు పక్కన అమ్మే కట్ చేసిన పండ్లను తినకపోవడమే మంచిది.

**బయటకు వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

మధ్యాహ్నం12గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎండలో తిరగకుండా ఉండటానికి ప్రయత్నించండి.తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు,టోపీ లేదా కళ్లద్దాలు వాడండి.పాదరక్షలు లేకుండా బయట నడవద్దు.

**ఎలాంటి దుస్తులు వాడాలి..**

లేత రంగులో ఉండే పలచని కాటన్ దుస్తులు ధరించండి.ఇవి చెమటను పీల్చుకుని శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.బిగుతుగా ఉండే దుస్తుల కంటే వదులుగా ఉండేవి ఎంచుకోండి.

**ఇతర సూచనలు..**

రోజుకు కనీసం రెండు సార్లు స్నానం చేయడం వల్ల శరీరం చల్లబడుతుంది.ఇంటి కిటికీలకు కర్టెన్లు వాడటం ద్వారా లోపలికి వేడి రాకుండా చూసుకోవచ్చు.పిల్లలు,వృద్ధుల విషయంలో అదనపు జాగ్రత్తలు అవసరం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్,గురువుల గురుకులం ఆధ్వర్యంలో "ప్రేరణ-విజయానికి తొలి అడుగు" కార్యక్రమం




**శివంపేట,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** శివంపేట మండలంలోని శివంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్,గురువుల గురుకులం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం "ప్రేరణ-విజయానికి తొలి అడుగు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించడం,ఉత్తమ ఫలితాల సాధనకు మార్గదర్శనం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధాన వక్తగా సైకాలజిస్ట్,లైఫ్ కోచ్ నవనీత పాల్గొని విద్యార్థులకు విశేషంగా ఉపన్యాసం అందించారు.పరీక్షల భయం ఎలా ఏర్పడుతుంది దాన్ని ఎలా నియంత్రించాలి,ఒత్తిడిని సానుకూల శక్తిగా ఎలా మలుచుకోవాలనే అంశాలను సైకాలజికల్ దృక్పథంతో వివరించారు. అదనంగా ఏకాగ్రత పెంపు పద్ధతులు,సమయ నిర్వహణ నైపుణ్యాలు స్మార్ట్ స్టడీ టెక్నిక్స్, మైండ్ మ్యాపింగ్ విధానం రివిజన్ స్ట్రాటజీస్,మెమరీ బూస్టింగ్ టిప్స్ వంటి అనేక ప్రయోజనకరమైన అంశాలను వివరించారు. అలాగే పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసాన్ని నిలుపుకోవడం,పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవడం,లక్ష్య నిర్ధారణ కెరీర్ ఎంపికలో సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శనం ఇచ్చారు. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేసి, ప్రాక్టికల్ సలహాలు అందించారు.ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందిస్తూ,ఇంటర్మీడియట్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని క్రమశిక్షణతో చదివి,సమయపాలన పాటిస్తూ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,స్టడీ మెటీరియల్,స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేసి వారికి విజయాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,వక్త నవనీత,జీఎమ్మార్ వాలంటీర్ పోచాలు,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ల ముసుగులో అక్రమ రేషన్ బియ్యం దందా

**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్,హాజీపూర్,దండ పెల్లి మండలాలే అడ్డాగా రేషన్ బియ్యం దందా..**
**మామూలుగా తీసుకుంటున్న కొంతమంది సంబంధిత అధికారులు..**
**దండ పెల్లి హాజీపూర్ మండలాల నుండి జగిత్యాల్, కరీంనగర్ జిల్లాలకు తరలిస్తున్న రేషన్ బియ్యం..**
**మంచిర్యాల,బెల్లంపల్లి శ్రీరాంపూర్ ప్రాంతాల నుండి సిరొంచకాగజ్ నగర్,మహారాష్ట్ర ప్రాంతాలకు తరలింపు..**
**చూసి చూడనట్లుగా సంబంధిత అధికారులు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి22 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు హాజీపూర్ దండ పెల్లి మండలాలే అడ్డాగా రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న కొంతమంది సంబంధిత అధికారులు మాత్రం మామూలుగానే తీసుకుంటు న్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాత్రి అనక పగలనక ఎప్పుడు పడితే అప్పుడే బుల్లెరో అశోక్ లేలాండ్ ఐచర్ వాహనాలలో మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ నుండి శిరంచ ఆసిఫాబాద్ మహా రాష్ట్ర జిల్లాలకు దండ పెల్లి,లక్షటి పెట్,జన్నారం మండలాల నుండి కరీంనగర్,జగిత్యాల జిల్లా కల్లెడ,వెలగటూర్ ప్రాంతాలలో కొన్ని రైస్ మిల్లులలో ఈ అక్రమ రేషన్ బియ్యం సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తుంది.అక్కడి నుండి పెద్ద భారీ వాహనాలలో మహారాష్ట్ర చత్తీస్గడ్ ప్రాంతాల కు ఈఅక్రమ రేషన్ బియ్యం సరఫరా చేస్తూ అక్రమార్కులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో కొంతమంది జన్నారం,దండ పెల్లి మండ లాలకు చెందినటువంటి రిపోర్టర్లు జర్నలిస్టుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్న గత ప్రభుత్వం ఆ బియ్యాన్ని పేద ప్రజలు తినలేక పోతున్నారన్న ఆలోచనతో ఈకాంగ్రెస్ ప్రభుత్వం పేదల కొరకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుంటే కొంతమంది అక్రమ వ్యాపారులు పేదలకు చెందవలసిన సన్నబియ్యాన్ని కూడా కిలోఎనిమిది నుండి పది రూపాయలు చెల్లించి,లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అక్రమ వ్యాపారస్తులకు కిలో రేషన్ బియ్యం రూపాయలు 20 నుండి 30రూపాయలకు అమ్ముకుంటూ తమ సంపాదన లక్షలకు పరిగెడుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండడం వెనుక మతలాబు ఏమిటని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు దండపెల్లి హాజీపూర్ మండలాల నుండి అక్రమ రేషన్ బియ్యం ఇతర



ప్రాంతాలకు తరలిపోకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసి అక్రమార్కులపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాల ని,కొంతమంది తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.దండ పెల్లి మండలం తాళ్లపేటలో కిరాణాషాపు ముసుగులో రేషన్ బియ్యాన్ని కొను గోలు చేసి ఇతర ప్రాంతాలకు చేరవేస్తున్నట్లు అదే కిరణ్ షాప్ లలో గుడుంబా తయారీదారులకు బెల్లం పట్టికలను అమ్ముతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.


## నా రాజకీయ గురువు వైయస్ రాజశేఖర్ రెడ్డి బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డి




**కామారెడ్డి,ఫిబ్రవరి 21(సూర్యరేఖ) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీపై కామా రెడ్డి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ. కామారెడ్డిలో అవినీ తి లేని పాలన చేస్తున్నానని అన్నారు. ప్రజలకు మంచి పేరు తెస్తుంటే ఓర్వలేని షబ్బీర్ అలీ రెచ్చిపోయి ప్రశాంత వాతావరణంలో చెడగొడుతున్నారని మండిపడ్డారు.నాకు రాజకీయ భిక్ష పెట్టానని షబ్బీర్ అలీ అబద్దాలు మాట్లాడుతున్నారని నా రాజకీయ గురువు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వెంకట రమణారెడ్డి తెలిపారు.షబ్బీర్ అలీ వల్లే తాను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు.షబ్బీర్ అలీ అవినీతి బాగోతం మాచారెడ్డి మండల ప్రజలకు తెలుసునా అని తెలిపారు. ఆదిపత్యం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. మహేందర్ రెడ్డిపై దాడి కేవలం ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా వేరే ఉందని నేను పిలిస్తే వేలాది మంది వచ్చేవారని,తాను చర్చకు పిలిస్తే మీరే దాడులకు తెగబడ్డారు.అరోరా కాలేజీ భూముల్లో ఎవరు అవినీతి చేశారు. కామారెడ్డి ప్రజలకు తెలుసు నాపై ఇకనుంచి గీత వాలిన ప్రభుత్వానిదే బాధ్యత అని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు.

# కళ్యాణం కమనీయం

- **అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు...**
- **బోనాలు శివసత్తుల పోతురాజుల ఆటపాటలతో మారుమోగిన రాంపూర్...**



**కొల్చారం,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** కళ్యాణం కమనీయం పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం మండలం రాంపూర్ శనివారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంతో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు. అంతకు ముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ. అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధితో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.వందలాది మంది భక్తులతో బోనాల ఊరేగింపు కమనీయంగా మారింది.డబ్బులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య,ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్,రవి ముది రాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు ఆంజనేయులు మంగమ్మ, మంద సోమశేఖర్ నర్సింలుతోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయికల్ రాజశ్రీ సినిమా టాకీస్ యజమాని ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణం



**రాయికల్,ఫిబ్రవరి21 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాజశ్రీ సినిమా థియేటర్ యజమాని వ్యాపారవేత్త ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి మరణించాడు.ఆరోగ్యం మంచిగా లేక కొన్ని రోజుల నుండి చికిత్స పొందుతున్నాడు. శనివారం మరణవార్త ఈ విధంగా వినడం జరుగుతుందని అనుకోలేమని వెంకటరమణ, మెడికల్ అధినేతలు బుడికే గంగన్న,రాజశేఖర్ దురిశెట్టి రంగయ్య,చొప్పదండి నర్సయ్య,మాజీ సర్పంచ్ ఎద్దండి భుమారెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్,పడిగేలా రవీందర్ రెడ్డి, సురకంటి రాజారెడ్డి,సింగి రెడ్డి,రాజరెడ్డి మునిసిపల్ చైర్మన్ కట్కం రవీందర్,తురగా సౌజన్య, శ్రీధర్ రెడ్డి,కురుమా మల్లారెడ్డి,నాగల్లి గంగారం, డాక్టర్ మహేందర్,బాబు బత్తిని,బాబు గౌడ్,గట్టు లక్ష్మి, నర్సయ్య సుంకే శంకర్,లుప్రగాఢ సానుభూతి తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బిఎస్పీ

**రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్**



**ధన్వాడ,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** ధన్వాడ మండలం గోటూర్ గ్రామంలో నారాయణ పేట్ జిల్లాలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెల శ్రీనివాస్ అధ్యక్షతన బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార సభకు ముఖ్యఅతిధిగా బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ... తెలంగాణలో నూటకి 85శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే ద్వేయంగా గోటూరు గ్రామంలో రాజ్యాధికార సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దేశంలోని పేద ప్రజలకు ఓటు హక్కు వద్దని ఆనాటి జాతీయ నాయకులు అంటే, వారందరితో పేద ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి కుల మతాలకు అతీతంగా అందరికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారని కొనియాడారు. మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఓటు వేసి దేశంలో ఆ మహనీయులడు కన్న కలలు నెరవేర్చుదామని ప్రజలకు పిలుపునిచ్చారు.అట్లాగే దేశంలో ప్రజలకు చదువు హక్కు కల్పించిన మహనీయులు మహాత్మా జ్యోతిభాపూలే అన్నారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో మాన్యవర్ కాన్షిరాం బహుజనులకు జాతీయ పార్టీనీ ఇచ్చారనీ అన్నారు. 78 ఏండ్లుగా రాష్ట్రాన్నీ పాలించిన పాలక పార్టీలన్నీ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఐనా టాయిలెట్స్ ను కూడా కట్టించి - వాడుకలోకి తీసుకురాలేని దుస్థితిలో మనల్ని పరిపాలించారని ఎద్దేవా చేశారు.అందుకే బహుజనుల కష్టాలు పోవాలంటే ఏకైక మార్గం ఏనుగు గుర్తుకు ఓటు వేయడమే అనీ నినదించారు. ఏనుగు గుర్తుకు ఓటు వేయడం ద్వారానే బహుజనుల హక్కులు రక్షించబడుతాయని, అందరమూ కలిసి తెలంగాణలో బహుజనుల రాజ్యాధికారం సాధించుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు దాగిళ్ళ దయానంద్ రావు, అంతటి నాగన్న, నారాయణ పేట్ జిల్లా నాయకులు జుట్ల నరేందర్,







మహబూబ్ నగర్ జిల్లా నాయకులు గంగాధర్, రాంచందర్,వనపర్తి జిల్లా నాయకులు మిద్దె మహేష్, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు పృథ్వీరాజ్, కళ్యాణ్ మరియు గోటూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యంగా చిన్నారుల విజయాలు సమాజానికి స్ఫూర్తి

**మండల విద్యా శాఖ అధికారి రాథోడ్ రమేష్**

**మందమర్రి,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** దివ్యాంగ చిన్నారులు చూపిస్తున్న ధైర్యం,క్రమశిక్షణ,కష్టపడి సాధిస్తున్న విజయాలు సమాజానికి ఒక స్ఫూర్తి ప్రవంతిగా నిలుస్తున్నాయని మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ అన్నారు.హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దోమలగూడలో ఈ నెల 17 వ తేదీన దివ్యంగా విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులకు మందమర్రి భవిత కేంద్రం నందు శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.రాష్ట్రస్థాయి క్యారమ్స్ లో ద్వితీయ స్థానంలో నిలిచిన మందమర్రి పట్టణానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి వరున్ దేశ్ విశేష ప్రతిభను కనబరిచి పతకం సాధించాడు.అలాగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని వరన్ దేశ్ ద్వితీయ బహుమతి సాధించింది.రన్నింగ్,క్యారం బోర్డ్,ఆటల పోటీలలో గెలుపొందిన వారికి,అలాగే క్రీడల్లో పాల్గొన్న దివ్యాంగ చిన్నారులకు మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపి మోడల్స్,ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు.ఈ సందర్భంగా రాథోడ్ రమేష్ మాట్లాడుతూ..దివ్యాంగ పరిస్థితులు జీవితానికి అడ్డంకులుగా భావించే ఈ రోజుల్లో పట్టుదలతో ముందుకెళ్లిన కొందరు చిన్నారులు తమ అసాధారణ ప్రతిభతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని వారి ప్రతిభకు నిదర్శనం అని స్ఫూర్తిదాయకమైన సూచనలు చేశారు.రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకం సాధించడం గర్వకారణమని,శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీలలో పాల్గొని విజయాలు సాధించడం ఆదర్శప్రాయమని అన్నారు.దివ్యంగా చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని



అన్నారు.ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడాల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో ఎలా రాణించాలో వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాధికారి రమేష్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు ఉమాదేవి,భీం పుత్ర శ్రీనివాస్ లలిత రవి మంజుల రజితలు పాల్గొన్నారు.ప్రత్యేక ఉపాధ్యాయులైన (ఐఇఆర్పీలు) సరిత,శంకర్ లు అలాగే దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసోమనాథేశ్వర దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవం





**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి21(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపల్ 9వ వార్డ్ ఆర్.ఆర్.నగర్ కాలనీ చైతన్య కాలనీ,శ్రీసాయికాలనీ పరిధిలోని సోమనాథేశ్వర దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ శ్రీరాంభట్ల శేషంక్ శర్మ అద్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం7గంటలకు ఉత్సవ విగ్రహాలు, ప్రతిష్ఠ యంత్రాలు స్వామివారి పట్టు వస్త్రాల ఊరేగింపు కార్యక్రమన్ని శ్రీసోమనాథేశ్వర ఆలయం వద్ద నుండి ప్రారంభించారు. ఉదయం 8:30 గంటలకు గణపతి పూజ యాగశాల ప్రవేశం ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.అదేవిధంగా సాయంత్రం ప్రతిష్ఠ విగ్రహాలు,ప్రతిష్ఠ యంత్రాలు,ఉత్సవ విగ్రహాల జలాధివాసము &ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సంప్రదాయ వస్త్రధారణతో అధిక సంఖ్యలో పాల్గొని ఈపుణ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండల రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రేగళ్ల కృష్ణమూర్తి,గౌరవ అధ్యక్షులు భూదాత అడ్వాల మోహన్,ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య కోశాధికారి దేవరకొండ సతీష్ కుమార్ సహాయ కార్యదర్శి కంచాల తిరుపతి,అసోసియేట్ అధ్యక్షులు రంగు సురేందర్ గౌడ్,కార్యనిర్వాహణ కార్యదర్శి మచ్చ రాజేశ్వర్,ఆర్.ఆర్.నగర్ వెల్ఫేర్



అసోసియేషన్, కమిటీ సభ్యులు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్..

**మంత్రి దామోదర రాజనరసింహ**



**జోగిపేట,ఫిబ్రవరి21(సూర్యరేఖ)**ఆందోలులో ఉపాధికి పెద్దపీట వేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.జోగిపేట శివారులో ఆర్ఆర్డీ కంపెనీ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఆందోలు మండల శివారులో 100ఎకరాల ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని అవన్నీ కొత్త కంపెనీలకు కేటాయిస్తామన్నారు.తద్వారా 500మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు.జోగిపేటను ఎడ్యుకేషన్ హబ్గా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, కంపెనీ ఎండీ నిపుణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అంసాన్ పల్లిలో పకృతి వ్యవసాయ గురించి రైతులకు అవగాహన....








**కొల్చారం,ఫిబ్రవరి21(సూర్య రేఖ) :** కొల్చారం మండలం అంసన్ పల్లి గ్రామపంచాయతీ నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు.అలాగే ఎనగండ్ల రైతు వేదిక నందు రైతులకు ఆత్మ సౌజన్యంతో"రైతుల సామర్థ్య వికాసం,నైపుణ్య అభివృద్ధి,మద్దతు సేవలు" శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకలవ్య,ఫౌండేషన్ మెదక్ రీజనల్ ఆఫీసర్ చంద్రశేఖర్,కౌడిపల్లి డివిజన్ ఏడిఏ పుణ్యవతి,ఎనగండ్ల క్లస్టర్ ఏవో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు కాదు..

## ఇకపై ఇది ఉంటేనే మహిళలకు ఫ్రీ బస్సు..!

**హైదరాబాద్ :** మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల కోసం ఆర్టీసీ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. అర్హులకే ప్రయోజనం అందేలా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ కార్డులు జారీ చేయాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఫేక్ ఆధార్ కార్డులతో ప్రయాణాలు, ఇతర రాష్ట్రాల మహిళల వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకానికి నగరంలో విశేష స్పందన లభిస్తోంది. ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో సుమారు 3,200 బస్సులు నడుస్తుండగా, అందులో దాదాపు 2 వేల ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. రోజుకు సుమారు 5 లక్షల మంది ప్రయాణికుల్లో దాదాపు 2 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఆక్యుపెన్సీ రేషియో కూడా 90 శాతానికి చేరింది.అయితే, ఇటీవల ఫేక్ ఆధార్ కార్డులతో ప్రయాణాలు జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. సుమారు 25 నుంచి 30 వేల వరకు అనుమానాస్పద ప్రయాణాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ కార్డు విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. స్మార్ట్ కార్డులను చిప్ ఆధారిత టెక్నాలజీతో రూపొందించనున్నారు. కార్డులో లబ్ధిదారుల పేరు, చిరునామా, ప్రత్యేక ఐడీ నంబర్ వంటి వివరాలు నమోదు చేస్తారు. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపిస్తే టికెట్ జారీ చేస్తున్న కండక్టర్లు, కొత్త విధానంలో స్మార్ట్ కార్డును టికెట్ ఇష్యూయింగ్ మెషీన్తో స్వైప్ చేస్తారు. వెంటనే టికెట్ జనరేట్ అవుతుంది. దీంతో ప్రయాణ ధృవీకరణ మరింత పారదర్శకంగా ఉంటుంది. ఆధార్ కార్డులను ప్రతిసారి వెంట తీసుకెళ్లాల్సిన ఇబ్బంది తగ్గడంతో పాటు, అర్హులైన మహిళలకు సౌకర్యవంతమైన విధానం అమల్లోకి రానుంది. స్మార్ట్ కార్డు జారీ విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై త్వరలో స్పష్టత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఈ చర్యలు కీలకంగా మారనున్నాయి.

## అయిజలో అగ్నిప్రమాదం.. భారీగా ఆస్తి నష్టం

**జోగులాంబ గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజలో అగ్నిప్రమాదం జరిగింది. అయిజలోని ఓ ప్రైవేటు కంపెనీలో భారీగా మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతుండటంతో స్థానికులు భయంతో వణికిపోయారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదానికి షార్ట్సర్క్యూటే కారణమని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం. ప్రాణ నష్టం గురించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు సరికొత్త వ్యూహం

**క్రియేటర్లు సామాజిక బాధ్యతగా ముందుకు రావాలి**

**జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్' క్యాంపెయిన్లో నగర సిపి సజ్జనార్ పిలుపు**

**హైదరాబాద్ :** సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. కేవలం అధికారిక హెచ్చరికలకే పరిమితం కాకుండా, సామాన్యులకు సైతం సులువుగా అర్థమయ్యే రీతిలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్, ఐపిఎస్ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న 'జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ నూతన విధానానికి విశేష స్పందన లభిస్తోంది. పోలీసుల పిలుపు మేరకు పలువురు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, సైబర్ నేరాల తీరుతెన్నులను వివరిస్తూ తమదైన శైలిలో వీడియోలు రూపొందిస్తున్నారు.



## ఆ 10 జంటలు వీళ్లేనా?

# బిగ్‌బాస్ తరహాలో కొత్త రియాలిటీ షో..

రియాలిటీ షోలంటే జనాలకు భలే ఇష్టం. రీల్ లైఫ్‌లో సెలబ్రిటీలను చూసి ఆరాధించే ప్రేక్షకులు వారు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో తెలుసుకోవాలని తెగ తహతహలాడుతుంటారు. అందుకేగా బిగ్‌బాస్ షో అనేక భాషల్లో ఫేమస్ అయింది. బిగ్‌బాస్ తరహాలోనే హిందీలో ఇటీవల ద 50 అనే షో కూడా మొదలైంది. ఇప్పుడు తెలుగులో ఒక కపుల్ షో రాబోతోంది. అదే మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్. ది అల్టిమేట్ టెస్ట్ ఆఫ్ లవ్ అనేది క్యాప్షన్.

**10 జంటలు – 70 రోజులు**

ఈ షోలో సెలబ్రిటీ జంటలు మాత్రమే పాల్గొననున్నారు. అందులో పెళ్లయినవాళ్లున్నారు. పెళ్లి చేసుకోకుండా డేటింగ్‌లో ఉన్నవారూ ఉన్నారు. 10 సెలబ్రిటీ జంటలు ఒక అద్భుతమైన విల్లాలో 70 రోజులపాటు ఉండనున్నారు. ఈ జంటల మధ్య ప్రేమ, రొమాన్స్, డ్రామా.. ఇలా అన్ని ఎమోషన్స్ చూపించనున్నారు. షో నిర్వాహకులు పెట్టే ప్రేమ పరీక్షలను వీరు ఎలా దాటుతారు? అన్నది ఆసక్తికరంగా ఉండనుంది.

**ఆ జంటలెవరంటే?**

ప్రస్తుతం సోషల్‌మీడియాలో వినిపిస్తున్న ఊహాగానాల ప్రకారం ఆ 10 జంటలెవరో ఓసారి చూసేద్దాం.. అమర్‌దీప్– తేజు, హరిత– హరీశ్, ప్రియాంక– శివకుమార్, అంజలి – పవన్ సంతోష్, నటరాజ్ మాస్టర్– నీతూ, సోనియా సింగ్– సిద్ధు, జబర్దస్త్ నూకరాజు– ఆసియా, సాంద్రా– మహేశ్‌బాబు, వాసంతి – పవన్ కల్యాణ్, శుభశ్రీ రాయగురు– అజయ్.

**అప్పుడే ప్రారంభం?**

వీరిలో అమర్‌దీప్, హరీశ్ (మాస్క్ మ్యాన్), ప్రియాంక జైన్, నటరాజ్ మాస్టర్, వాసంతి కృష్ణన్, శుభశ్రీ.. వీళ్లందరూ బిగ్‌బాస్ ద్వారా బుల్లితెర ఆడియన్స్‌కు దగ్గరైనవారే! మార్చి 2వ వారంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ఈ షో మొదలు కానున్నట్లు తెలుస్తోంది. ఓటీటీలో వచ్చిన బిగ్‌బాస్ అగ్నిపరీక్ష బాగానే హిట్టయింది. మరి మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందో చూడాలి!



# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్ ఫిక్స్..

మాస్ రాజా నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ఓటీటీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్ న్యూస్ అందింది. థియేటర్లలో విడుదలైన తర్వాత నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి రావాల్సి ఉన్న ఈ చిత్రం, అనూహ్యంగా ఆలస్యం కావడంతో ప్రేక్షకుల్లో గందరగోళం నెలకొంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా త్వరలోన్గే జుజు5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. సినిమా డిజిటల్ రిలీజ్ ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఇతర భాషల డబ్బింగ్ పనులేనని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఒకేసారి విడుదల చేయాలని జీ5 ప్లాన్ చేసినట్లు సమాచారం. మల్టీ లాంగ్వేజ్ స్ట్రాటజీతో పాన్–ఇండియా స్థాయిలో ప్రేక్షకులను చేరుకోవాలన్నదే ఈ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. ఇటీవల చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు ' చిత్రాన్ని ఏడు భాషల్లో విడుదల చేసి మంచి స్పందన పొందిన నేపథ్యంలో, అదే తరహా వ్యూహాన్ని 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' విషయంలోనూ అమలు చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి కిషోర్ తిరుమల దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటించి ప్రేక్షకులను అలరించారు. థియేటర్లలో మంచి వినోదాన్ని పంచిన ఈ చిత్రం, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. ఐదు భాషల్లో ఒకేసారి విడుదలవుతుండటంతో ఈ సినిమా మరింతమంది ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజ ఫ్యాన్స్‌తో పాటు ఇతర భాషల ప్రేక్షకులు కూడా ఈ ఎంటర్టైనర్‌ను ఆస్వాదించే అవకాశముంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఓటీటీలో ఈ చిత్రాన్ని వీక్షించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొత్తానికి, 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' డిజిటల్ రిలీజ్‌తో మాస్ రాజా అభిమానులకు మరోసారి ఫుల్ ఎంటర్టైన్‌మెంట్ దక్కనుంది. త్వరలో అధికారిక రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం.



# ఆ హిట్ సినిమా నా బయోపిక్.. ఒకేసారి 26 క్లియర్ చేశా

హీరోగా రెండు సినిమాలు చేసినప్పటికీ ఒక్కటీ సక్సెస్ కాలేదు. అయినా సరే వరస వివాదాలతో వార్తల్లో నిలిచాడు చంద్రహాస్. ఈ నెల ప్రారంభంలో 'బరాబర్ ప్రేమిస్తా' మూవీతో థియేటర్లలోకి వచ్చాడు. ఇదొక సినిమా ఉందని కూడా తెలియనంతగా ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. దీని రిలీజ్ టైంలోనే 'గుంజీ గుంజీ' అనే బూతు పాట పాడి వివాదానికి కారణమయ్యాడు. ఓ జర్నలిస్టుకి వార్నింగ్ ఇచ్చి హాట్ టాపిక్ అయిపోయాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇతడు.. తన గురించి మరిన్ని ఆసక్తికర విషయాల్ని బయటపెట్టాడు. ఇప్పటికీ తాను ఇంకా పూర్తిగా మెచ్యూర్ కాలేదని చెప్పిన చంద్రహాస్.. అప్పట్లో ఏ మాత్రం కోపం వచ్చినా సరే ఎవరనేది చూడకుండా చేయెత్తి కొట్టేసేవాడినని చెప్పుకొచ్చాడు. అలానే ప్రదీప్ రంగనాథన్ తీసిన 'డ్రాగన్' సినిమా తన బయోపిక్ అని అన్నాడు. అందులో చూపించినట్లే.. తాను కూడా నిజజీవితంలో చివరి సెమిస్టర్‌లో ఒకేసారి 26 సబ్జెక్టులు క్లియర్ చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో తన తండ్రి స్పైడర్ మ్యాన్ డ్రస్ కొనిస్తే.. దాన్ని వేసుకుని కింద ఇంటిలో ఉన్న పిల్లలకు చూపిస్తే.. డ్రస్ వేసుకుంటే సరిపోదు. స్పైడర్ మ్యాన్‌లా ఎగరాలి అని చెప్పేసరికి రెండో ఫ్లోర్ నుంచి కిందకు దూకేశానని కూడా చంద్రహాస్ చెప్పుకొచ్చాడు. అవకాశం లభిస్తే దర్శకులతో రాజమౌళి, సందీప్ రెడ్డి వంగాతో పనిచేయాలని అనుకుంటున్నట్లు కూడా చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ ఈ వీడియో బిట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

చంద్రహాస్ విషయానికొస్తే టీవీ నటుడు ప్రభాకర్ కొడుకు. తొలుత 'రామ్‌నగర్ బన్నీ' అనే మూవీ చేశాడు. 2024లో ఇది థియేటర్లలోకి వచ్చింది. ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయింది. దీని ప్రమోషన్ల టైంలోనే కాస్త వింతగా ప్రవర్తించడం, మాట్లాడటంతో యాటిట్యూడ్ స్టార్ అని ట్రోల్ చేశారు. ఈ పేరుని తనకు ట్యాగ్‌గా పెట్టేసుకున్న చంద్రహాస్.. తొలి రెండు మూవీస్‌కి అదే ట్యాగ్ వేసుకోవడం విశేషం.

# జాతకం ప్రకారం.. ముందే థియేటర్లలోకి శ్రీ విష్ణు 'విష్ణు విన్యాసం'

కథను నమ్మి సినిమాలు చేస్తూ.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించే పనిలో బిజీగా ఉన్న యాక్టర్లలో ముందు వరుసలో ఉంటాడు శ్రీ విష్ణు విలక్షణమైన పాత్రలతో ఇంప్రెస్ చేసే శ్రీ విష్ణు తాజాగా 'విష్ణు విన్యాసం' మూవీ చేస్తున్నాడని తెలిసిందే. క సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నఈ మూవీ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఒంగోలు నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో శ్రీ విష్ణు 'చిన్నూ' అనే పాత్రలో కనిపించనున్నాడు. జాతకాలు, వాస్తుపై విపరీతమైన నమ్మకంతో శ్రీ విష్ణు చేసే పనులు, దాని చుట్టూ తిరిగే ఎలిమెంట్స్ నేపథ్యంలో సాగే టీజర్‌లో శ్రీ విష్ణు యాస, డైలాగ్స్ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని ముందుగా ఫిబ్రవరి 28,2026న థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఒక రోజు ముందుగానే సినిమా రాబోతుంది.

జాతకం ప్రకారం... ఈ ఫిబ్రవరి 27 నుంచి థియేటర్లలో నవ్వుల వర్షం కురుస్తుంది. మీ జాతకంలో నాన్ స్టాప్ ఫన్ దోషం మొదలవుతుంది..అంటూ మేకర్స్ నయా రిలీజ్ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ చిత్రానికి రాధన్ సంగీతాన్ని అందిస్తుండగా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మిస్తున్నారు. శ్రీ విష్ణు నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్' ఫిబ్రవరి 27న రిలీజ్ కావాల్సి ఉండగా.. మార్చి 6కు విడుదల వాయిదా పడ్డది.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,